1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | www.navatelangana.com



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ కల సాకారం నెరవేర్చుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని పర్శనాయక్ తండాలో ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోకాలంగా ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. కిందటి ప్రభుత్వం పదేండ్లలో ఏఒక్కరికీ ఇండ్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇండ్లు ఇస్తామని చెప్పి నేడు అమలు చేసి చూపిస్తుందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో పి.ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, కమిషనర్ జోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బ రమణారెడ్డి, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భానోతు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ వేడుకలను జయప్రదం చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఎల్లావుల లలిత యాదవ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 27న జరుగుతున్న బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను జయప్రదం చేయాలని రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఎల్లావుల లలిత యాదవ్ అన్నారు. సోమవారం 14వ డివిజన్ బాలాజీ నగర్ పోచమ్మ గుడి వద్ద సిల్వర్ జూబ్లీ సభ సన్నాహక సమావేశం పత్రి రాజ పోషాలు అధ్యక్షతన నిర్వహించాగా ముఖ్య అతిధులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఎల్లావుల లలిత యాదవ్, డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎల్లావుల కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు కేతిరి రాజశేఖర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 27న జరుగుతున్న సిల్వర్ జూబ్లీ వేడుకలకు డివిజన్‌లోని ప్రతి కాలనీ నుండి పార్టీ కార్యకర్తలను పెద్ద సంఖ్యలో తరలించాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా పార్టీ బాధ్యతలను ఇకనుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీసుకున్నందున కార్యకర్తలకు కష్టసుఖాలలో తోడుంటారన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంద్రాతి భాస్కర్, పసులాది మల్లయ్య, కొత్తపల్లి యాదగిరి, పస్తం యాదగిరి, సౌరం కళ్యాణ్, రాపర్తి శ్రీనివాస్, ఎండీ.అఫ్జల్, గంధం గోవింద్, పత్రి సుభాష్, కోరుట్ల శ్రీనివాస్, ఎండీ.సలీం, సౌరం అజయ్, కేతిరి సమ్మక్క, పున్నం ప్రభాకర్ సంతోష్, హైమావతి, సరోజన ెగౌస్ రజిత గంద్రాతి నవీన్, శ్రీనివాస్ కొత్తపల్లి అనిల్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి దక్కిన అరుదైన గౌరవం

నవతెలంగాణ-వరంగల్



ఆసియా పెసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తాల మాలజీ వారి 40వ అంతర్జాతీయ సదస్సు ఈ నెల 3 నుంచి 6వ తేదీలలో న్యూఢిల్లీలో నిర్వహించారు. ఇందులో 27 దేశాల నుంచి వచ్చిన కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు. కాగా ఇందులో వరంగల్ నగరానికి చెందిన కంటి వైద్య నిపుణులు ప్రొఫ్, డాక్టర్ జీఆర్ భారత్‌కుమార్ ఈ అంతర్జాతీయ సదస్సులో శాస్త్రీయ ఉపన్యాసం ఇచ్చారు. దీనితో వరంగల్ నగరం నుంచి అంత ర్జాతీయ వేదికపై శాస్త్రీయ ఉపన్యాసం ఇచ్చిన మొదటి నేత్ర వైద్య నిపుణునిగా గౌరవం దక్కించుకున్నారు. డాక్టర్ భారత్ కుమార్ ప్రస్తుతం వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల పాలనాధికారిగా కాకతీయ మెడికల్ కాలేజీ ఆప్తాల్మాలజీ విభాగాధిపతిగా సేవలందిస్తున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజేందర్ తొలగింపు
- మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రతీ ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మండలం లోని దౌలత్‌నగర్‌లో సోమవారం ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడుగా పనిచేస్తున్న బానోతు రాజేందర్‌ను కమిటీ నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా గ్రూపులో పోస్టు పెట్టిన సందర్భంగా ఆయనను కమిటీ నుండి తొలగించి మరో సభ్యుని నియమించే బాధ్యతను ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు జాగ్రత్తలు తీసుకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీ ప్రతిష్ట కోసం రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న, బీసీ సెల్ దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న, సీనియర్ నాయకులు అబ్బపురి వెంకటేశ్వర్లు, కత్తుల ఐలయ్య, జనార్ధన్, తారా నాయక్, యాకోబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి



నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సోమవారం శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేసిన నూతన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని పర్వతగిరి పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు భూక్య రాములు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు మండల ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు, అయినవోలు మండల పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి సారించండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాల యంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈసందర్భంగామొత్తం 120 ఫిర్యాదులను స్వీక రించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, డీఎఫ్‌వో శంకర్‌లింగం, ఇన్‌ఛార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచవోలు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమి షనర్ లు ప్రసన్న రాణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ప్రజల కలలకు సహకారం ఇందిరమ్మ ఇండ్లు

- అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాన్ని అమలు చేస్తాం
- ప్రజా పాలనలోనే నిరుపేదలకు న్యాయం
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



భారతదేశ స్వతంత్రం మొదలు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేద ప్రజలకు పక్క ఆవాస గృహాలు అందుతున్నాయని, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుపేద ప్రజల కలలకు సహకారంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబడి పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు సోమవారం మండలంలోని రాగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. అందులో భాగంగా మండలంలోని రాగంపేట గ్రామానికి మొదటి విడతలో భాగంగా 64 ఇండ్లను మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు కేటాయించిందని తెలిపారు. విడతల వారీగా లెంటల్ లెవెల్, స్లాబ్ లెవల్, అనంతరం పూర్తిస్థాయిలో ఇల్లు నిర్మాణం అయిన తరువాత బిల్లును వివిధ దశల వారీగా కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం గృహ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అంతకుమించి గృహ నిర్మాణం చేపట్టవలసి ఉంటే కేవలం 10శాతం మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని వారు వెల్లడించారు. ప్రతి లబ్ధిదారుడు పేదవాడు కావడంతో అప్పుల బారిన పడవద్దని, మధ్యస్థలో గృహ నిర్మాణం ఆగిపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని వర్తింప చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజా పాలనలోనే నిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వారు వెల్లడించారు. నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల సహకారం అవుతుందని ఎవరు అధైర్య పడద్దని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, ఎంపీడీవో సునీల్ రాజ్, తహసిల్దార్ కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మాలతిలతోపాటు పలువురు నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

కేఎంసీ మెస్ వర్కర్లకు వెంటనే జీతాలు చెల్లించాలి



- మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్
- కేఎంసీ గేట్ ఎదురుగా సమ్మె చేస్తున్న మెస్ వర్కర్లు

నవతెలంగాణ-వరంగల్

కాకతీయ వైద్య కళాశాల మెస్, ఉమెన్స్ హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్స్ గత 9 నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు(డీఎంఈ) నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు వేతనాలు చెల్లించకుండా 86 మంది కార్మికుల ఉసురు పోసుకుంటున్నారని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. విధి లేని పరిస్థితిలో 86 మంది కార్మికులు ఈరోజు నుండి సమ్మె ప్రారంభించారు. గతంలో సాక్షాత్తూ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ ఫిబ్రవరి 19న డీఎంఈ హైదరాబాద్‌కు ఫోన్ చేసి వర్కర్ల జీతాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. వీరికి ఇప్పటి వరకు 9 నెలల వేతనాలు చెల్లించకుండా మంత్రి ఆదేశాలను కూడా పట్టించుకోకుండా దుర్మార్గంగా డీఎంఈ వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ సమ్మె శిబిరం వద్దకు వచ్చి మీకు రావలసిన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పి ఇప్పటికీ నెల రోజులు గడిచిన కాని ఇప్పటివరకు కార్మికుల వేతనాలు చెల్లించలేదని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 9 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. కాకతీయ వైద్య కళాశాల మెస్, ఉమెన్స్ హాస్టల్ వర్కర్స్ కు 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వర్కర్లు డిమాండ్ చేశారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ- నెక్కొండ



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ఆర్థికంగా చేయూతను అందిస్తూ, అలాగే మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నెక్కొండ మండలంలోని మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాల చెక్కును మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డితో కలిసి అందించారు. నెక్కొండ భారతి మండల సమాఖ్యకు రూ.2.37 కోట్లు చెక్కును, రూ.30 లక్షలు బస్సును కొనుగోలు చెక్కులను అందించారు. మహిళలు ప్రభుత్వం ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీడీ కె.రేణుకాదేవి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ ఏపీఎం శ్రీనివాస్, సీసీ రవి, నెక్కొండ భారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య, నాయకులు కుసుమ చెన్నకేశవులు, బండి శివకుమార్, రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



- లక్షలాదిగా తరలి వెళదాం,
- 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. పర్వతగిరి మండలం కేంద్రంలోని ఆయన నివాసంలో సోమవారం రజతోత్సవ సభ కు జన సమీకరణ కోసం మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈసభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గుర్తుచేశారు. పార్టీ బలోపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని, నాడు కేసీఆర్ చేసిన పనులే మనకు శ్రీరామరక్షగా నిలుస్తాయని చెప్పారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, వారందరికీ అండగా నేనున్నానని హామీ ఇచ్చారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ ఒక్కరేనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటల్సిన బాధ్యత ఉందన్నారు. అన్నారు. అనంతరం రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈసమావేశంలో సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల ఇన్‌ఛార్జ్‌లు చింతల యాదగిరి, రాజు నాయక్, మాజీ జడ్పీటీసీ లూనావత్ పంతులు, నాయకులు మాజీ సర్పంచ్‌లు చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, అమడగాని రాజు యాదవ్, బండి సంతోష్, మహేష్, దేవేందర్, మాజీ ఉప సర్పంచ్‌లు సూర అశోక్, దేవేందర్, మాజీ ఎంపీటీసీలు మోహన్ రావు, మాడుగుల రాజు, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, బీసీ సెల్ అధ్యక్షులు జడల కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు జీడి గట్టయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవినాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ, సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల భాస్కర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డైరీ లో సమాచారం పొందుపరచడం అభినందనీయం

- బల్దియా మేయర్ గుండు సుధారాణి
- బల్దియా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్



బల్దియాకు సంబంధించిన సమగ్ర సమాచారం డైరీలో పొందుపరచడం అభినందనీయమని మేయర్ గుండు సుధారాణి అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ రూపొందించారు. దానిని గుండు సుధా రాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేలు ఆవిష్క రించారు. ఈసందర్భంగా మేయర్, కమిషనర్‌లు మాట్లాడుతూ బల్దియాకి సంబంధించిన సమాచారాన్ని డైరీలో పొందుపరచడం చాలా సంతోషంగా ఉందన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పండుగలను పురస్కరిం చుకొని ఎన్నో ఉత్సవాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జేఏసీ సమక్షంలో పదవీ విరమణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. డైరీ క్యాలెండర్ విడుదల చేసినందున అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్ర మంలో జేఏసీ గౌరవఅధ్యక్షులు ధర్మరాజు, అధ్యక్షులు బొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి భాకం సంతోష్, కోశాధికారి సర్జన్ రాజు, వర్కింగ్ అధ్యక్షుడు రాజారపు భాస్కర్, కార్యదర్శి బానోతు బాలునాయక్, ఉపాధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలకు వ్యతిరేకంగా నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలను నిరసిస్తూ నేడు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, విజయంతం చేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్‌రెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని, లీటర్‌పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, సోమవారం అర్ధరాత్రి తర్వాత (ఏప్రిల్ 8 నుంచి) పెంచిన ఎక్సైజ్ డ్యూటీ అమల్లోకి రానున్న నేపథ్యంలో ప్రజలపై భారాలు పడనున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా చేపట్టే నిరసన కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జనజీవన స్రవంతిలో కలవండి

వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:



అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలని వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గతంలో లొంగిపోయిన మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే ఎలియాస్ జెన్నీకి సోమవారం పోలీసు కమిషనర్ ఆమెపై వున్న రూ.4 లక్షల రివార్డును అందచేశారు. ఫిబ్రవరి 21న వరంగల్ పోలీసు కమిషనర్ ఎదుట నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే ఎలియాస్ జెన్నీ లొంగిపోయిన విషయం విధితమే. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ అడవి బాటపట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీకుటుంబాలతో ప్రశాంతంగా జీవనం కొనసాగించాల్సిందిగా పోలీసు కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, తిరుమల్, కాజీపేట ఇన్స్‌పెక్టర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-నర్సంపేట

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు న్యాయమూర్తి మూడురోజుల రోజుల శిక్ష విధించినట్లు సీఐ డి.రమణమూర్తి తెలిపారు. ఈ నెల 3న నర్సంపేట పట్టణంలో వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. చెన్నారావుపేట మండలం అమిన్‌పేట గ్రామానికి చెందిన మాలోతు దేవేందర్, నర్సంపేటలోని కుమ్మరికుంటకు చెందిన శాతరాసి సురేష్‌లు తమ వాహనాలను మద్యం తాగి నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. సోమవారం కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ ఎదుట నిందితులను హాజరు పరిచారు. ఈఇద్దరికి మూడురోజుల రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. వీరిద్దరిని జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు. వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారు.

ఆర్టీసీ బస్సుకు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

-ప్రయాణికులు క్షేమం

నవతెలంగాణ-పర్వతగిరి



అన్నారం షరీఫ్ నుండి వరంగల్ ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు రావూరు, కల్లెడ మధ్యలో సోమవారం వేగంగా మట్టి లోడ్‌తో వస్తున్న టిప్పర్ లారీని తప్పించ బోయి డ్రైవర్ యాదగిరి చాకచక్యంగా బస్సును పొలాల్లోకి మరలించగా పొలాల్లో వున్న పెద్ద బండ రాయిని తాకడం తో బస్సు ఆగింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. చాకచక్యంగా తమ ప్రాణాలను కాపాడిన డ్రైవర్ యాదగిరిని ప్రయాణికులు, పలువురు అభినదించారు. ఈసందర్భంగా అతివేగంగా వచ్చి ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురంలో సోమవారం ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, ఎంపీవో పాక శ్రీనివాసులు, గ్రామపంచాయితీ కార్యదర్శి పి.దివ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడారు. బేస్ మెంట్ లెవెల్ త్వరగా పూర్తిగా చేసుకున్న వారికి డబ్బులు వెంటనే మంజూరు చె య్యడం జరుగు తుందని చెప్పారు. ఇంది రమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరగా ఇండ్లను నిర్మించుకోవాలని సల హాలు, నిర్మాణానికి కావలసిన సూ చనలు చేశారు.

ఈకార్యక్రమంలో ఇంది రమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, LAKAVATH VAISHNAVI, D/o. LAKAVATH BHASKAR (Old Name), R/o.H.No.2-10, Pothireddy pally Village, Lakavath Thanda, Rayaparthy Mandal, Warangal Dist., 506 314, Telangana State., I have Changed My Name to LAKAVATH VYSHALI, D/o. LAKAVATH BHASKAR (New name)

'ఒంటిమామిడిపల్లి' ఆదర్శంగా తీసుకోవాలి

- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ



నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. ఒంటిమామిడిపల్లి పీఎంశ్రీ పాఠశాలను ఆకు నూరి మురళీతో పాటు రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామ పీఎస్, ఉన్నత పాఠశాల లతో పాటు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకునూరి మురళి విద్యార్థులను పలు అంశాలలో ప్రశ్నించి వారి ప్రతిభాపాటవాలను మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతిగదుల తో పాటు ప్రీ ప్రైమరీ ప్లే టూల్స్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, మినరల్ వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాల పర్యవేక్షణవంటి అన్ని గదులను పరిశీలించారు.పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం, పాఠశాల పేరెంట్స్ కమిటీ పనితీరును కొనియాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులు ప్రైవేటు ఉపాధ్యాయులను నియమించుకుని స్టడీ హవర్స్ పెట్టుకోవడం చాలా ఆదర్శనీయమని అన్నారు. ఒంటిమామిడిపల్లి పాఠశాల ను రోల్ మోడల్ గా తీసుకుని రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలను ముందుకు తీసుకువెళ్లాలని, ముఖ్యమంత్రి కి తెలుపుతానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మజ, తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంఈవో పులి ఆనందం, బాల వికాస డైరెక్టర్ శౌరెడ్డి, తిరుపతి, ఆరుట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ, హెచ్ఎం పాపిరెడ్డి, పీఎస్ మోహన్‌గౌడ్, ఒంటిమామిడిపల్లి హెచ్ఎం మంద సదానందం, బిట్ల మురళి క్రిష్ణ, చిదురాల శ్రీనివాస్, అమ్మ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి సకీనా బీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్ , వైస్ చైర్మన్ గోనె రాజు, పేరెంట్స్ కమిటీ సభ్యులు తాటికాయల ఆనందం, చిట్ల విద్యాసాగర్, ఏసిరెడ్డి రవీందర్, పాఠశాల అడ్వైజర్ మహమ్మద్ రఫీ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ పొన్నాల రాజు, ఆరుట్ల పాఠశాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోషణపక్షం గోడ పత్రికల ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం గోడపత్రికలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిపాదిత నేపథ్యాలను దష్టిలో ఉంచుకొని అవగాహన కార్యక్రమాలను అన్నిస్థాయిలో నిర్వహించుకోవాలని అధికారులను సూచించారు. పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం -2025 ఏప్రిల్ 8 నుండి 22 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఆర్డీవోలు రాథోడ్‌రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-పరకాల

ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంత చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణ బీఆర్ఎస్ నాయకులతో ధర్మారెడ్డి సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందన్నారు. ప్రజలు కూడా కాంగ్రెస్ బోగస్‌హామీలు నమ్మి మోసపోయామని గ్రహించారన్నారు. ప్రజలకు భయపడే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం లేదన్నారు. బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించా లని కోరారు. రానున్న రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని అన్నారు. ఎవరి బెదిరిం పులకు భయపడాల్సింది లేదన్నారు. మీకు అండగా నేనుంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేగురి విజయపాల్ రెడ్డి,బండి సారంగపాణి, నిప్పాని సత్యనారాయణ, గురిజపల్లి ప్రకాష్‌రావు, నేతాని శ్రీనివాస్‌రెడ్డి, భీముడి నాగిరెడ్డి, చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, శనిగరం నవీన్, దామెర మొగిలి, గంధె వెంకటేశ్వర్లు, చందుపట్ల తిరుపతిరెడ్డి, అడప రాము, గొర్రె రాజు, జలాలుద్దీన్, నక్క చిరంజీవి, వేణుగోపాల్, పంచగిరి శ్రీనివాస్, దుంపేటి నాగరాజు, గంట కళావతి తదితరులు పాల్గొన్నారు.

9న వాహనాల వేలం

నవతెలంగాణ-పరకాల

వివిధ నేరాల కింద పట్టుబడిన వాహనాలను జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశాల మేరకు ఈ నెల 9న బుధవారం ఉదయం 11గంటలకు ప్రోహిబిషన్, ఎక్సైజ్‌స్టేషన్ పరకాలలో వేలం వేయడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు.

అర్హులకు డబుల్‌బెడ్ రూములు పంపిణీ చేయాలి

- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఝాన్సీ రాణి రవీందర్



నవతెలంగాణ-కమలాపూర్

మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూములు అర్హులైన వారికే కేటాయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీరాణిరవీందర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరారు. సోమవారం కలెక్టర్‌ను కలిసి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ ఝాన్సీరాణి మాట్లాడుతూ మండల కేంద్రంలోని డబుల్‌బెడ్‌రూమ్‌లను పెండింగ్ పనులను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకుపంపిణీ చేయాలని కోరారు. మండల కేంద్రంలో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల దురాక్రమణ, చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గుండేడు, పంగిడిపల్లి గ్రామాల్లో అక్రమ మైనింగ్ దందా, వాగుల నుండి అక్రమ ఇసుక రవాణా తదితర అంశాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

పోలీసులకు సెల్‌ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెరకు గ్రామానికి చెందిన జర్నలిస్టు చీర్లవంచ హరీష్ నిజాయతీ చాటుకున్నాడు. దామెర నుండి ఇందిరానగర్ వెళ్లే దారిలో రూ.10 వేలు విలువ చేసే సెల్‌ఫోన్‌ను గుర్తు తెలియని వ్యక్తి పోగొట్టుకోగా, ఆ సెల్‌ఫోన్‌ను గుర్తించిన హరీష్ ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌కు సోమవారం అందజేశారు. ఆ ఫోన్‌ను పోగొట్టుకున్న వ్యక్తిని సీఈఐఆర్ సిస్టమ్ ద్వారా గుర్తించి అందజేస్తామని ఎస్ఐ పేర్కొంటూ సెల్‌ఫోన్‌ను పోలీసుస్టేషన్‌లో అప్పజెప్పిగించిన హరీష్‌ను అభినందించారు.

ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ-కమలాపూర్

ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం ఉపాధి కూలీలు పనులు చేయాలని ఎంపీడీవో గుండె బాబు తెలిపారు. సోమవారం మండలంలోని మర్రిపల్లిగూడెం రాములకుంటలో ఉపాధిహామీ కూలీలతో మత్స్యకారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న చేపల చెరువును పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలోని ఉపాధి హామీ కూలీలందరూ తప్పనిసరిగా ప్రతిరోజు రూ.307లు వేతనం వచ్చేలా ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం రోజుకు రూ.307లు గిట్టుబాటయ్యేలా పనిచేయడం వలన ఆ కుటుంబానికి వంద రోజులకు రూ.30,700లు సంపాదించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యం, నీడ ఏర్పాటు చేసినటువంటి పంచాయతీ కార్యదర్శి శరత్‌ను అభినందించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు నడిచే చోట పంచాయతీ కార్యదర్శులు విధిగా నీడ, మంచినీటి సౌకర్యము తో పాటు ప్రథమ చికిత్స సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రీ.పావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ 106 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ.గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేనశ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులతో పాటు పలువురు తహసీల్దార్లు , ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి : నాయిని

- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి, సంక్షేమం
- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు రూ.25 లక్షల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ, స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. దశల వారిగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డునిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహరించాలని కోరారు. కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసేవిధంగా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోఅభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందిచామని మళ్లీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీకార్డుల జారికి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివద్ధి సంక్షేమం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాంధ్ల స్రవంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీర మల్ల రంజిత్ రెడ్డి, మరుపాటి వంశీ రెడ్డి, రవీందర్ గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పాలక ప్రభుత్వాలు ప్రజలను విస్మరిస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి విమర్శించారు. సోమవారం సీపీఐ(ఎం) నార్త్‌ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల కోసం అధ్యయన యాత్ర నిర్వహించారు. ఈ అధ్యయన యాత్రలు ఈరోజు నుండి 13 వరకు అన్ని డివిజన్‌లలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ 5వ డివిజన్ పరిధిలోని దాసరివాడలో డ్రైనేజీ తీయకుండా చెత్త పేరుకు పోయిందని ఫలితంగా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, ప్రజలు అనారోగ్య పాలై ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు సరిగా లేవని వర్షం వస్తే చెరువులను తలపించే లాగా మారుతున్నాయన్నారు. కుక్కలు బెడద విపరీతంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నీటి ట్యాంక్ చుట్టూ ఏర్పాటు చేసిన నల్లాలు కొన్ని నెలలుగా పనిచేయక పోయినా పట్టించుకునే నాథుడు లేడని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రెండు రోజులకు ఒకసారి నల్లాలు గంటసేపు వదులుతున్నారని దీనితో సరిపడా నీళ్లు ఉండట్లేదని వారు తెలిపారు. కార్పొరేషన్ అమృత్, స్మార్ట్ సిటీ పేర్లతో రహదారుల కూడలిలను అభివృద్ధి చేస్తుంది తప్ప పేదల కాలనీలను కార్పొరేషన్ విస్మరించిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ముస్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి పేదల నివసించే కాలనీలు అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. లేనియెడల సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చక్రపాణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఏరియా కమిటీ కార్యదర్శి గాదె రమేష్, ఏరియా నాయకులు మంద మల్లేశం, ఇంజపల్లి రా జు, ఒంటెల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పద్మశాలీల అభ్యున్నతికి కషి చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడతానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హసన్ పర్తి మండలంలోని చింతగట్టుక్యాంపు వద్దగల పద్మశాలీ స్థలంలో పద్మశాలి సంఘ భవననిర్మాణం పనులకు రూ.1 నిధులు మంజూరుకాగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, నగర మేయర్ గుండుసుధారాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పద్మశాలీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు, చేనేత రంగానికి నూతన జీవం పోస్తుందన్నారు. ఇప్పటికే చేనేత రంగానికి చేయూతనిస్తున్న ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలతో పద్మశాలీల అభివృద్ధి కోసం పాటుపడుతుందని, అన్నిరంగాల్లో పద్మశాలీలు అభివృద్ధి చెందేలా కృషి చేస్తుందన్నారు.

ప్రభుత్వం నిధులతో పద్మశాలి కుల సంఘ భవనాన్ని అధునాతనంగా నిర్మించి పద్మశాలి కులస్తులకు అన్ని విధాల ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈసందర్భంగా పద్మశాలీల నినాదాలు హోరెత్తించాయి. ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ వరంగంటి అరుణ కుమారి, కమలాపూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి,అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్,కార్యదర్శి వైద్యం రాజగోపాల్, తవుటం రవీందర్,వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్, కేశవామూర్తి,కుసుమ సతీష్,వేముల సదానందం, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్,బండ యాదగిరి,వెంగళ వేణుగోపాల్, సత్యూరి సంతోష్ , శ్రీరాముల విజయ్ , గైని సత్యనారాయణ, కేదాసి రాకేష్, బోప్ప శివశంకర్,గుండు పూర్ణచందర్, శ్యామ్, చక్రపాణి, ఆనందం,పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పుట్టిందే తెలంగాణను ఆగం చేయడానికి

- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణను ఆగం చేయడానికి పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి అన్నారు. సోమవారం మండలంలోని చింతలపల్లిలో జరపనున్న రజితోత్సవ సభ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం శ్రీ సత్య సాయి గార్డెన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బలవంతంగా ఆంధ్రతో కలిపింది ఆపార్టీనే అన్నారు. క్లిష్ట పరిస్థితులలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తెచ్చిండు. తెలంగాణ వచ్చే నాటికి రాష్ట్రంలో సాగు, తాగునీరు లేదు. రెండేళ్లలో తెలంగాణ వైపు దేశం చూసింది. ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేర్చింది కేసీఆర్.. ఆత్మగౌరవం, అభివద్ధి, సంక్షేమం ఆశగా పని చేశారు కేసీఆర్. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి పదిహేను నెలలు దాటింది. అభివద్ధి, సంక్షేమ రెండు కళ్లని చెప్పారు. సంక్షేమం సంక్షోభం అయింది. అభివద్ధి అరాచకమైంది.. తెల్లరి లేస్తే అప్పు అంటరు. కేసీఆర్ పదేళ్ళ లో నాలుగు లక్షల కోట్ల అప్పు చేసిండు. కేసీఆర్ తెచ్చిన అప్పును కాంగ్రెస్ మూడేళ్లలో దాటుతది అని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ అభివద్ధి కి అప్పు తెస్తే.. కాంగ్రెస్ ఢిల్లీకి పంపడానికి అప్పు చేస్తున్నది. కాంగ్రెస్ ది అంతా విధ్వంసకాండే.. అటు హైడ్రా, మొన్న లఘచర్ల.. నిన్న హెచ్ సీయూ ఆగడాలే ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ మేథోమథనంతో పని చేస్తే.. కాంగ్రెస్ పగటికలలు, ప్రలోభాలతో కాలం వెల్లదీస్తోంది. వీళ్ల కారణంగా రాష్ట్రం అథపాతాలని పోతోంది. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.. లేదంటే మెడలు వంచి నెరవేర్చేలా చూస్తం..కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజానీకానికి వివరిస్తం.. కేసీఆర్ సభకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా సభకు భూములు ఇచ్చారని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వమన్నారు. రెండు రోజుల్లో పోలీస్ శాఖ అనుమతులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, ఎంపీటీసీలో ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, శేషగిరి, మాజీ ఎంపీపీ స్వప్న, నాగేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మదర్, గొల్లె మహేందర్, సాతూరి శంకర్, తదితరులు ఉన్నారు.

కేయూలో కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులందరికీ ఉద్యోగభద్రత కల్పిస్తూ యూజీసీ నిబంధనల ప్రకారం డీఏ, హెచ్ఆర్ఏ, 3 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కేయూ పరిపాలన భవనం ముందు సోమవారం కాంట్రాక్టు అధ్యాపకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ కర్ణాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుచ్చిన జీవోనెం.21ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని యూనివర్సిటీలో గత 26 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకి తగిన న్యాయం చేసిన తర్వాత మాత్రమే నోటిఫికేషన్ కు వెళ్లాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న పోస్టులను వారికే ఉంచి మిగిలిన పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు గత ఏడేళ్లుగా నుంచి వేతనాలు పెరగలేదు తక్షణమే వీరికి యూజీసీ సెవెంత్‌పే బేసిక్, డిఎ,హెచ్ఆర్ఏ అందిస్తూ 3 శాతం ఇంకిమెంటు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ సాధురాజేష్, డాక్టర్ ఫిరోజ్‌పాషా, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ప్రణీత, డాక్టర్ నాగయ్య చందూలాల్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్‌సంగీత్‌కుమార్,శశిధర్, డాక్టర్ ఉషాకిరణ్‌మై, డాక్టర్ బ్లేస్సి ప్రియాంక, డాక్టర్ సాంబశివరావు, ప్రసాద్, డాక్టర్ సాయి, డాక్టర్ కె.మధుకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మయ్యనగర్‌లో అభివృద్ధి పనులపై పర్యటన



నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 57వ డివిజన్ సమ్మయ్యనగర్‌లో మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగరమేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమీషనర్ తానాజీ పరిశీలించారు. ఇందులో భాగంగా డివిజన్‌లోని సమ్మయ్యనగర్‌లో కావాల్సిన సిసి రోడ్లు, డ్రైన్స్, మహిళా కమ్యూనిటీ హాల్, 100 ఫీట్ రోడ్ సెంట్రల్ లైటింగ్, రిటర్నింగ్‌వాల్, సమ్మయ్యనగర్ నుండి కుడాకాలనీ బ్రిడ్జి అభివృద్ధి పనుల గురించి, పనులకు సంబంధించిన ప్రణాళిక, పనుల ప్రారంభం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యదవ్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, కూర వెంకట్, పల్లె రాహుల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

గుడిసెవాసుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆదేశాలతో కాజీపేట మండల కేంద్రంలోని వైయస్సార్ నగర్ గుడిసే వాసుల సమస్యలపై సోమవారం సర్వే నిర్వహించినారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా 200 కుటుంబాలు కాజీపేట చౌరస్తాను అనుకొని ఉన్న ఖాళీస్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వైఎస్సార్ నగర్ కాలనీవాసులకు ప్రభుత్వం పట్టాలిచ్చి, పక్క గహాలు నిర్మించాలని అన్నారు. ఇంటి నెంబర్లు కేటాయించిన ప్రభుత్వం ఆ ఇంటినెంబర్‌పైనే వారికి రేషన్, ఆధార్, ఓటర్ ఐడి, పోస్టల్ అడ్రస్‌అన్నీ కలిగి ఉన్నప్పటికీ వారికి కరెంటు మీటర్లు ఇవ్వకుండా, కరెంటు సౌకర్యం కల్పించకుండా అలాగే మున్సిపాలిటీ నుండి మంచినీటి పైపులైన్ వేయకుండా, కనీసం అక్కడ రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు కూడా ఈ ప్రభుత్వం కల్పించకుండా ఉందన్నారు. ఇప్ప టికైనా ఈ ప్రభుత్వం, ప్రభు త్వ అధికారులు ఈ కాలనీవాసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిచో దశల వారి పోరా టాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, సంటి రవి, రామంచసారంగపాణి, కాలనీ వాసులు జయ, పోచయ్య, జాన్ మార్క్, బిక్షపతి, లలిత, సులోచన, రామా, షహన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి : టీఎన్‌జీఓస్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టిఎన్జిఎస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్యను కలిసి పంచాయతీ కార్యదర్శుల బదిలీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON.BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE, : AT HANUMAKONDA
O.S. No. 1457 of 2020
Between :-
Valupadasu Veerender & Others ...Plaintiffs
And
Bollena Mallaiah & Others ...Defendants
To,
1.Errabally Sudheer, S/o E.Madhava Rao, R/o # 1-7-1329, Advocates Colony, Hanumakonda, Telangana State. (Defendant No.7)
2.Bollapally Kotaiah, S/o Late Dharmaiah, R/o # 2-6-939, K.L.N.Reddy Colony, Hanumakonda, Telangana State. (Defendant No.8)
Please take notice that the Plaintiffs filed the above suit. against you both and others for Injunction in the above suit and is posted 30-04-2025 for your appearance. Therefore, you both are hereby informed/noticed to appear either in person or through your Advocate/Pleader with your counters if any at 10:30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and set ex-parte and the above suit will be proceeded according to Law.
P. VIDYDHAR RAJU, Advocate
R/o # 2-5-411, Circuit House Road, KLN Reddy Colony, HANUMAKONDA.
Cell No. 9848099553.
Advocate for the Plaintiff

గౌరవ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి, హనుమకొండ వారి కోర్టు
O.S.NO. 76 OF 2025
బిట్వీన్:
1. చాతర్ల ఉపేందర్
2. చాతర్ల సజన్ కుమార్ ...ప్లెంటిఫ్స్
మరియు
1. జిల్లా కలెక్టర్ - హనుమకొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
2. ఎవరికి చెందినది అయితే వారికి చెందును (To Whomsoever it may concern) ...డిఫెండెంట్స్
To
ఎవరికి చెందినది అయితే వారికి చెందును (To Whomsoever it may concern) ...డిఫెండెంట్ నెం.2
నోటీసు
పైన తెలిపిన కోర్టులో పై తెల్పిన ప్లెంటిఫ్‌లు/వాదులు కీ.శే.చాతర్ల సులోచనాదేవి గారి వారసులమని డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హెయిర్స్ దావా ఓ.ఎస్.నెం. 76/2025 ను డిఫెండెంట్ నెం.2 అయిన మీతో పాటు మిగతా డిఫెండెంట్ వ్యతిరేకంగా వేయడం జరిగినది. ఇట్టి దావాలో డిఫెండెంట్ నెం.2 అయిన మీకు ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీరు 25-04-2025 రోజున ఉ॥ 10.30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు అయి ఆక్షేపనలు తెలియ చేయగలరని కోర్టు వారు ఆదేశించినారు. ఒకవేళ హాజరు కానిచో తమరి పరోక్షమున దావా తీర్మానించ బడును.
(ఈ నోటీసు కోర్టు వారి ఆదేశానుసారం జారీ చేయనైనది)
ఇట్లు
చిల్లా రాజేంద్రప్రసాద్
జి.ఆర్.శ్రీనివాస్
అడ్వకేట్స్
ఇ.నెం. 2-9-337, స్నేహనగర్
NGO's కాలనీరోడ్, హన్మకొండ

భూములు పోతున్న రైతులతో గ్రామసభ



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువలో భూములు కోల్పోతున్న రైతులతో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. మహాదేవపూర్ లోని ఎర్ర చెరువు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, కాలువల తవ్వకంలో భాగంగా ఎడపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వ హించారు. డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ భరత్, ఏఈఈ ఆనంద్, స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ షఫీ, సర్వేయర్ రాజు రమేష్, పంచాయతీ కార్య దర్శి టి మహేష్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేవీపీఎస్ పోరాట ఫలితమే...

భూపాల్‌నగర్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం : కేవీపీఎస్



నవతెలంగాణ- ములుగు

కేవీపీఎస్ పోరాట ఫలితంగా భూపాల్‌నగర్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలు పరిష్కారం అయ్యాయని కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ అన్నారు. సోమవారం గ్రామంలో ఉన్న గ్రామాధికారులకు మండల అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో పేద ప్రజలకు మంచినీటి సమస్య, కరెంటు సమస్య, రోడ్ల పై చెత్తచెదారంతో పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడ్డారని, ఇందులో కొన్ని సమస్యలు పరిష్కారమైనట్టు చెప్పారు. గ్రామంలో మిగిలి ఉన్న సమస్యలపై గ్రామ సభ నిర్వహించి పరిష్కరించాలని అధికారులను కోరారు.

మే 4వ వరకు అన్ని పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





నవతెలంగాణ-కాళేశ్వరం

కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు జరుగ నున్న సరస్వతీ పుష్కరాల పనులు మే 4వ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం కాళేశ్వరంలో పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌక ర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిం చారు. మొదటగా వీఐపీ ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతీదేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగు దొడ్ల పనులను పరిశీలించి, అక్క డి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరు గుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పుష్క ర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డ బ్ల్యుఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈఓ కార్యాలయంలో అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే నెలలో కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పనుల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. త్వరిత గతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మరుగు దొడ్లు, మంచి నీరు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, బట్టలు మా ర్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటు చేయాలని మే 4వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భ క్తులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. చేప ట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధి కారులు, దేవస్థానం ఈఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

- రామకృష్ణాపూర్‌లో 2వేల మామిడి చెట్లు దగ్ధం
- సుమారు రూ.30లక్షల ఆస్తి నష్టం





నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

పంట చేతికి వచ్చే దశలో మామిడి తోట అగ్నికి ఆహుతైంది. గుర్తు తెలియని వ్యక్తులు తోటకు ఒక మూలన నిప్పంటించడంతో మంటలు చెలరేగి మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయాయి. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూరుగుపేట గ్రామ పంచాయతీ రామకృష్ణాపూర్ పరిధిలో గలమామిడి తోటలో సోమవారం మధ్యాహ్నం జరిగిన సంఘటనలో సుమారు 2వేలకు పైగా మామిడి చెట్లు కాలి పోయాయని బాధిత రైతు మొకిరాల తిరుపతిరావు తెలిపారు. గ్రామస్తులు, రైతు తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో మామిడి తోట సమీపంలోకి కొంతమంది వ్యక్తులు వచ్చి వెళ్లారని, అటువైపు నుంచి క్రమంగా మంటలు రావడం చూసి మంటలను ఆర్పి వేసేందుకు గ్రామస్తులను సహాయంగా తీసుకుని వచ్చేందుకు వెళ్లగా అప్పటికే మంటల ఉధృతి పెరిగి పంట ధ్వంసం అయిందని తెలిపారు. దీనిలో 2000 పైగా చెట్లతో పాటు డ్రిప్ పైపులు కాలిపోయాయని అన్నారు. దీంతో సుమారు 30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని రైతు కన్నీరు కారుస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు రైతు తెలిపారు.

గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలోని మొదటి అంతస్తులో గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి త్వరిత గతిన గ్రౌండింగ్ చేయాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టి గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, హౌసింగ్‌శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకిలాల్, డీఈ శ్రీకాంత్, ఏఈ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ - ములుగు

పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కో సం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్య క్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12, గృహ ని ర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సం బంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జీ, సంపత్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

ఎర్రం శ్రీకాంత్ మృతి ఉద్యమానికి తీరని లోటు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా నాయకులు ఎర్రం శ్రీకాంత్ ఆకస్మిక మృతి పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పస్రాలో ఉన్న పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముందుగా ఎర్రం శ్రీకాంత్ మృతికి సంతాపంగా మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఎర్రం శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాల నుండి డివైఎఫ్ఐ, పార్టీ ఎలాంటి కార్యక్రమాలు అప్పగించిన నిరంతరం అలుపెరగకుండా విజయవంతంగా పూర్తి చేసిన ఘనత శ్రీకాంత్‌ది అన్నారు. ఖమ్మం టౌన్‌లో వామపక్ష కార్పొరేటర్‌గా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారని అన్నారు. మధురైలో జరుగుతున్న జాతీయ మహాసభల సందర్భంగా గుండెపోటుతో శ్రీకాంత్ మృతిచెందడం పట్ల పార్టీ దిగ్భ్రాంతికి గురి చెందిందని అన్నారు. శ్రీకాంత్ ఆశయాలను కొనసాగించడమే శ్రీకాంత్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలస్థాయి, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

మానవ హక్కులను కాలరాస్తున్న బీజేపీ

- ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి
- కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

మానవ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని అయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆరోపించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచన మేరకు సోమవారం కాటారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బీజేపీ పాలనలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కలరాస్తోందన్నారు. మహాత్మగాంధీ చూపిన శాంతి, అహింస సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయం చేయాలనే లక్ష్యంతో విధులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే ద ష్టితో ప్రతీ దరఖాస్తుదా రులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్య క్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అన్నారు. ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని చెప్పారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2, 3, 4 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2,3,4 ఫలితాల్లో సత్తా చాటి అర్హత పొందిన బెల్లంకొండ నవీన, తడక కర్ణాకర్ దంపతులను, వారి తల్లిదండ్రులను కూడా సోమవారం కాటాపూర్ బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. బెల్లంకొండ నవీన వివాహం చేసుకొని ఇద్దరు పిల్లలకు తల్లి అయిన కూడా పట్టుదలతో కష్టపడి చదివి గ్రూప్ 4 ఫలితాల్లో విజయం సాధించి, మంచి ర్యాంకు సాధించింది. వరంగల్‌లో కమర్షియల్ టాక్స్ ఇన్‌స్పెకర్‌గా ఉద్యోగంలో జాయిన్ అయి విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమెకు ఇటీవల విడుదల చేసిన గ్రూపు2,3 ఫలితాల్లో కూడా మంచి ర్యాంకు సాధించి మండల్ పంచాయత్ ఆఫీసర్ (ఎంపిఓ)గా, గెజిటెడ్ ఆఫీసర్‌గా మల్టీ జోనల్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్‌కు ఎంపిక కానున్నారు. కాగా, వారి భర్త తడక కరుణాకర్ సెంట్రల్ జీఎస్టీ అండ్ కస్టమ్స్ విభాగంలో సూపరింటెండెంట్ గెజిటెడ్ హోదాలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను కూడా ఇటీవల జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మల్టీ జోన్‌లో 5వ ర్యాంక్ సాధించి ఫిజికల్ సైన్స్ లెక్చరర్‌గా హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియామక పత్రం పొంది ఉన్నారు. అనంతరం గ్రూప్ 2 ఫలితాల్లో రాష్ట్రంలో 16వ ర్యాంకు, కాళేశ్వరం జోన్‌లో మూడో ర్యాంకు సాధించారు. డిప్యూటీ తాసిల్దార్‌గా విధుల్లో చేరేందుకు సన్నదంగా ఉన్నారు. వీరిని కాటాపూర్ గ్రామ బతుకమ్మ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. కృషి, పట్టుదల ఉంటే సాధించ లేనిదంటూ ఏమీ లేదని అన్నారు. కార్యక్రమంలో బతుకమ్మ కమిటీ సభ్యులు, మహిళలు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం







- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటి అమలు చేస్తోందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టి దేశంలోనే నెంబర్‌గా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. సోమవారం మండలంలోని రుద్రారంలో సన్నబియ్యం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడారు. సన్నబియ్యం పంపిణీ చేపట్టిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, మాజీ వార్డు సభ్యుడు సదయ్య, అల్లాడి సురేష్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండెబోయిన చిన్నాన్న, జిల్లా నాయకులు వెంకటస్వామి పార్టీ మండల యూత్ అధ్యక్షులు రాజేందర్ అన్నారు. సోమవారం పలిమెల మండలంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్, రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుగులలో సన్నబియ్యం పంపిణి

కాళేశ్వరం : మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సింగల్ విండో డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మచ్చ కిష్టయ్య,మాజీ సర్పంచ్ ఒడ్డి చంద్రయ్య,ఎ సి సెల్ ఉపాధ్యక్షులు గారే శంకర్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, కాంగ్రెస్ నాయకులు మంద సురేష్, మంద వినోద్, నిట్టూరి సంపత్, ముత్యాల రవి, జిల్లాల సంతోష్,మంద సంతోష్, నిట్టూరి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి చికిత్స శిబిరం ప్రారంభం

- హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ,
- శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీనుబాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి సంద ర్భంగా హైదరాబాద్ పుష్పగిరి ఆస్పత్రి యాజమాన్యం కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ శ్రీపాదరావు ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడారు. శిబిరం ఏర్పాటు చేసిన పుష్పగిరి ఆసుపత్రి యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి కంటి పరీక్ష చేసుకోవాలని, చికిత్స అవసరం ఉన్నవారికి ఉచితంగా వైద్య సేవలు అందించి కంటి అద్దాలు కూడా ఇస్తారని తెలిపారు. భవిష్య త్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు.

రేషన్ షాప్‌పై అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామంలో గల పదవ నెంబరు రేషన్ దుకాణం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నదని సదరు షాపు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ కి ఫిర్యాదు చేసినట్లు కమలాపురం గ్రామానికి చెందిన సిద్ధబత్తుల జగదీష్ తెలిపాడు. సోమవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కమలాపురం గ్రామంలోని పదవ నెంబరు రేషన్ దుకాణం గతంలో మేడిపల్లి జ్యోతి పేరుమీద నడిచేదని జ్యోతికి వివాహమై అత్తవారింటికి వెళ్లిందని ఇదే అదునుగా భావించిన ఆమె వదిన మేడిపల్లి వినోదారాణి ఎలాంటి ఆథరైజేషన్ లేకుండా తన పేరు మీదికి షాపును మార్చుకుందని తెలిపాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ వేసి భర్తీ చేయవలసిన రేషన్ షాపు నిర్వాహనను ఎవరికి తెలియకుండా తన పేరు మీదికి మార్చుకున్న వినోదరానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నోటిఫికేషన్ ద్వారా గ్రామంలో అర్హులైన నిరుద్యోగ యువతులకు షాపు నిర్వాహనను అప్పగించాలని ఆయన కోరారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న పదవ నెంబరు రేషన్ దుకాణం పై చర్యలు తీసుకోవాలని గతంలో స్థానిక తహసిల్దార్ మరియు ఆర్డీఓలకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని ఆ కారణం చేతనే అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ కి ఫిర్యాదు చేసినట్లు జగదీష్ తెలిపాడు.

మహారాజ శ్రీ స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్ మరియు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్, మొబైల్ కోర్టు, భద్రాచలం,
ఒ.యస్ నెం. 28/2025

బిట్వీన్:
1. కుర్సం లక్ష్మయ్య
2. కుర్సం పాపయ్య
3. కుర్సం సత్యనారాయణ .....వాదులు
మరియు
ఎవరికీ సంభంధించినచో వారికీ .....ప్రతివాదులు

యావన్మందికి తెలియజేయునది ఏమనగా! కుర్సం నాగయ్య (లేటు) చనిపోయి తేది: 5-10-2008 మరియు నాగయ్య భార్య అయిన కుర్సం మదనమ్మ చనిపోయి తేది. 18-8-2022 వీరు ఇరువురికీ ఎటువంటి సంతానం లేరు. వాది నెం.1కి నాగయ్య మరియు మదనమ్మ లు వరసకు సొంత అన్నయ్య మరియు వదిన అవుతారు. వాది నెం.2 కి నాగయ్య మరియు మదనమ్మ లు వరసకు సొంత పెదనాన్న మరియు పెద్దమ్మ అవుతారు. వాది నెం.3కి నాగయ్య మరియు మదనమ్మ వరసకు సొంత బాబాయి మరియు పిన్ని అవుతారు. వీరంతా పేరూరు గ్రామం మరియు పంచాయతీ, వాజేడు మండలం, ములుగు జిల్లా లో ఉమ్మడిగా ఉండేవారు. చనిపోయిన నాగయ్య కు మరియు మదనమ్మ కు వారసులుగా వాది నెం.1, వాది నెం.2 మరియు వాది నెం.3 లను ప్రకటించి నిర్ధారించుటకు పై దావాను సమర్పించి న్యాయస్థానమును అభ్యర్థించనైనది. ఇట్టి విషయంలో ఎవరైనా ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు, ఉన్నయెడల పైన తెలిపిన న్యాయస్థానం నందు తేది:8-04-2025, ఉదయం గం॥ 10:30 ని॥ల లోపున వ్యక్తిగతంగా కానీ, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు, ఆక్షేపణలు, సాక్షాధారములతో తెలుపుకోవలేనని, లేనిచో ఏకపక్షంగా నిర్ధారించుట జరుగునని తెలియజేయడమైనది.

//కోర్ట్ వారి అనుమతితో//

సున్నం రమేష్, వలవల సురేష్ కుమార్, బూరం రామకృష్ణ
న్యాయవాదులు

స్థలం: భద్రాచలం
తేది:7-04-2025

రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర: కాంగ్రెస్



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాజ్యాంగ పరిరక్షణ కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు. సోమవారం మండలంలోని ఆన్‌సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో జెండా ఊపి జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావుతో కలిసి రాజయ్య మాట్లాడారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. ఈ మూడు సూత్రాలమీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందన్నారు. జై బాపు,జై బీం,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్త తంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మావురపు వెంకన్న, భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు గుగులోతు జగన్ నాయక్, ఒర్రె రాజైలు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, కాంగ్రెస్ నాయకులు కన్నూరి రవి,తూటి దేవేందర్, కన్నూరి అశోక్, గాజు శ్రీనివాస్ యాదవ్, కన్నూరి అశోక్ పాల్గొన్నారు.

గాలి దుమారం బీభత్సం..



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో సోమవారం సాయంత్రం గాలి దుమారం బీభత్సం సృష్టించింది. కరెంటు వైర్లు తెగిప డడంతో విద్యుత్ సరఫరా ఆగిపోయి ఇబ్బందులు తలెత్తాయి. మహాము త్తారం మండలం బోర్లగూడెం తండాలో గాలి దుమారానికి కరెంటు స్తంభం వైర్లు తెగిపడ్డాయి. వెంటనే సంబంధిత సిబ్బంది వచ్చి మరమ్మత్తులు చేప డుతున్నట్టు తండవాసులు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సహకార వ్యవసాయ సంఘం చైర్మన్ తోట రమేష్, తహసాల్దార్ తోట రవీందర్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట, కొత్తపేట, బాలన్న గూడెం, బోరునరసాపురం గ్రామా ల్లో సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రా ల్లోనే లభిస్తుందని, మధ్యవర్తులను దళారులను, ప్రైవేటు వ్యాపారస్తులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబోయిన నరేం దర్, డైరెక్టర్లు దేగల ఆదినారాయణ అచ్చ సత్యం, నర్రా శ్రీధర్, రైతులు శానం నవీన్, ఆకదామోదర్, పూజారి ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

అయిలి మారుతి చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మెండే లచ్చయ్య కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. కనీసం వారికి ఉండడానికి ఇల్లు లేదు తినడానికి తిండి లేదు. గుడిసె పై కవర్లు కప్పుకొని ఉంటున్నారు. లచ్చయ్య అంతక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేవు. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌం డేషన్ చైర్మన్ అయిలి మారుతి చేయూతనిచ్చారు. వారి టీం సభ్యులతో కలసి వారి ఇంటికి వెళ్లి లచ్చయ్య అంతక్రియలు సొంత ఖర్చులతో జరిపిం చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉం టానని, వారి కూతురి చదువు విషయంలో, భవిష్యత్తులో పెళ్లి విషయంలో అండగా ఉంటా మని భరోసా కల్పించారు.

పుస్తకాలు విజ్ఞాన బాండాగారాలు

- ప్రధానోపాధ్యాయుడు బాలాజీ



నవతెలంగాణ-మంగపేట

అంతులేని జ్ఞాన సముపార్జనకు పుస్తకాలే అమూల్యమైన విజ్ఞాన భాండా గారాలు అని జెడ్పీహెచ్ఎస్ రాజుపేట ప్రధానోపాధ్యాయుడు బానోతు బాలా జీ అన్నారు. సోమవారం రాజుపేట జెడ్పి పాఠశాల విద్యార్థులకు శ్రీ దుర్గం మల్లయ్య వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దుర్గం సూరయ్య రూ.32వేల విలువ చేసే ఆంగ్ల వ్యాకరణ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాలాజీ మాట్లాడుతూ రిటైర్డ్ హెడ్మాస్టర్ సూరయ్య విద్యార్థులకు ఆంగ్ల పుస్తకాలను పంపిణీ చేయడం హర్షణీమన్నారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలను ఒడిసి పట్టుకోవాలంటే ఆంగ్ల భాష అత్యంత అవసరం అని, ఇదే క్రమంలో మాతృ భాషను మరచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణికి వచ్చిన ప్రతీ దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను స్వీకరించారు. అందులో కొన్ని దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి. ఈ సందర్భంగా స్వీకరించిన 43 దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖలకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని హనుమంత నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాపలా కుక్కలా ఉంటా.. నీలాగా గుంటనక్కను కాదు

- కడియంపై మండిపడ్డ జనగామ ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-జనగామ

ప్రజల రక్షణ కోసం తాను ఎప్పుడు కాపలా కుక్కలానే ఉం టానని, నీలాగా గుంటనక్కని మాత్రం కాదని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులన్నీ యథావిధిగా సాగకుండా నిలిపివేసి చరిత్ర కాంగ్రెస్‌ది అని మండిపడ్డారు. ఇటీవల తనను "బొచ్చు కుక్క" అనేలా మాట్లాడిన కడియం మాటలను పల్లా గట్టిగా తిప్పికొట్టారు. 'అవును నేను కుక్కనే..నా ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే, వారిని కాపాడేందుకు కాపలా కుక్కగా ఉంటాను. నీలాగా గుంట నక్కను మాత్రం కాదు' అని అన్నారు. అటవీ భూములు అక్రమాలకు గురవుతుందన్నారు. అటవీ భూములపై కన్నేసి వాటిని కాజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆక్రమించుకున్న అ టవీ భూములను కాపాడేందుకు తాను రేసు కుక్కలా ఉంటానాననిఅన్నారు. మా జీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి, బీఆర్ఎస్ పార్టీకి విశ్వాసం ఉన్న కుక్కను అన్నా రు. ప్రజలను కాపాడటంలో ఎప్పుడూ ముందుండే లక్షణాలు నాకు ఉన్నాయని స్పష్టం చేశారు. ఎవరు ఏమి చేస్తున్నారో ప్రజలకు బాగా గమనిస్తు న్నారన్నారు. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో ము న్సిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రేమలతారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ భైరవని యాదగిరి, మేకల కలింగరాజు, రవి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర : ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి

రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని దఢ సంకల్పంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని ముత్తారం, లక్ష్మీనారాయణ పురం గ్రామాల్లో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల, డి ఆర్ డి ఓపిడి, మండల ప్రత్యేకఅధికారిణి వసంతతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కంటాలు వేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు ఎగుమతి చేయాలని ఆదేశించారు. తాలును వేరుచేసి, తేమ 17శాతం ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న రక ధాన్యాన్ని పండించేందుకు రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాలకు 500 బోనస్ అందిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలకు 2320 రూపాయలు మద్దతు ధర అందిస్తున్నామని తెలిపారు. తాలుపేరుతో కోతలు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. పావలా వడ్డీ రుణాలు తీసుకున్న డ్వాక్రా సంఘాలకు మండలంలో కోటి 60 లక్షల వడ్డీని తిరిగి చెల్లించి మహిళా సంఘాల ఖాతాల్లో నగదును జమ చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే అక్కడక్కడ ప్రతిపక్ష పార్టీల నాయకులు జీర్ణించుకోలేక విమర్శలకు పాల్పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేకనే అక్కడక్కడ ప్రతిపక్ష పార్టీల నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మోసం జరిగితే సహించేది లేదని నిర్వాహకులకు సూచించారు. వేసవిని దష్టిలో పెట్టుకుని వేసవిలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీటి సమస్యతోపాటు చలువ పందిర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏవో శరత్ చంద్ర, ఏపీఎం పిట్టల నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మాజీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, అడ్డూరి రవీందర్ రావు, చిలువేరు కష్ణమూర్తి, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, భూమ రంగయ్య, వీరన్న, గోనె మహేందర్ రెడ్డి, బండిపెల్లి మనమ్మ, మజ్జిగ శ్రీశైలం, పోగు చిరంజీవి, మజ్జిగ కొమురయ్య, గిలకత్తుల సుధాకర్, సీసీలు అనురాధ, వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శులు శిరీష, రేణుక, ఏ ఈ ఓ లు దీపక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FORST CLASS MAGISTRATE JANGOAN DISTRICT, AT: JANGOAN
O.S.No.101/2025

Between:
Doka ilalah and 2 others
....Petitioner/Plaintiffs
AND
Thasidar Bachannapet and other
2.All concerned
...Respondents/ Defendants
To All Concerned

WHEREAS the above named Petitioner/Plaintiff has instituted a suit against you for declaration For declare the Legal heirs You are hereby summoned to appear in this court in person or by a Pleader duly Instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the day of 29-4-2025, at 10-30 O Clocks in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense. TAKE NOTICE that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE HONERABLE COURT//
N R BHAGAVAN
N B KISHN
ADVOCATES
#203 SIVA SAI RESIDENCY
BUDHANAGER NEAR UPPAL
BUS DEPOT,HYDERABAD 92
Cell No.9848911958

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రబీ సీజన్‌ను పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ప్రతి కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసే వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వా లన్నారు. రిజిస్టర్ లో ఏర్పాటు చేయాలని కేంద్రాలకు కావలసిన సామాగ్రిని సమకూర్చాలన్నారు. సంబంధిత అధికారులు కేంద్రాల ఏర్పాటుకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథిరాం అధికారులు పాల్గొన్నారు.

గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదు

- ప్రతిపక్షాల విమర్శలను కార్యకర్తలు తిప్పి కొట్టాలి
- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి అండ
- కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- 108 అంటే వైయస్సార్...సన్న బియ్యం అంటే రేవంత్‌రెడ్డి
- నియోజకవర్గ అభివద్ధి ధ్యేయం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు గ్రూపు రాజకీయాలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిందిపోయి అక్కడక్కడ పార్టీపై విమర్శలు చేస్తున్నారని పరోక్షంగా విమర్శించారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచేందుకు అహర్నిశలు కషిచేసిన కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. 15 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన అభివద్ధి సంక్షేమ పథకాలను తల ఎత్తుకొని గ్రామాల్లో ప్రచారం చేయాలని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 15 నుండి 20 వేల కోట్లు మాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ రైతులకు చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదని, 15 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలను రెండు లక్షల వరకు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిందని తెలిపారు. నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా నిరంతరం కషి చేస్తున్నానని తెలిపారు. అక్కడక్కడ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేస్తున్న విమర్శలతో నియోజకవర్గ అభివద్ధి బూడిదలో పోసిన పన్నీరుల మారుతుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధిలో అద్దంలో తీర్చిదిద్దేందుకు ప్రణాళికను రూపొందించామని అన్నారు. నియోజకవర్గంలోని పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి త పాటు రిజర్వాయర్ల నిర్మాణాలను పూర్తి చేస్తానని, బస్టాండ్ ను పూర్తిస్థాయిలో అభివద్ధి చేస్తానని తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు డివైడర్ లను ఏర్పాటు చేస్తానన్నారు. పాలకుర్తిలో కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని తెలిపారు. దేవరుప్పుల మండలంలో 150 కోట్లతో 132 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాను అన్నారు. కొడకండ్ల మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రాయపర్తి లో 14 కోట్లతో గోడౌన్ల నిర్మాణం, తొర్రూరులో వంద పడకల ఆసుపత్రి తో పాటు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, పెద్ద వంగరలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలపై ప్రత్యేక దష్టిని కేంద్రీకరించాలని తెలిపారు. నియోజకవర్గ అభివద్ధి బాధ్యతగా పనిచేస్తున్నానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి మంజూరైన నిధులతో పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పార్టీకి లోబడి పని చేయాలి తప్ప పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తరహాలో దిద్దుబాటు చర్యలు తప్పవని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విజయానికి బీజం వేయాలని తెలిపారు. పేదలకు సన్నబియ్యం అందించేందుకు సన్న రకం ధాన్యాన్ని సాగు చేసేందుకు, క్వింటాలుకు 500 బోనస్ అందించేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. పేదలకు అండగా నిలిచేందుకు 108 అంటే వైయస్సార్, సన్న బియ్యం పథకం అంటే సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుకు వస్తారని, పేదలకు అందుతున్న పథకాలే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నాయని తెలిపారు. అందరూ సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి విజయ డంకా మోగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్రావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరి కష్ణమూర్తి, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జిల్లా నాయకులు కోడూరు మురళీధర్ రెడ్డి, బొమ్మగాని భాస్కర్ గౌడ్, రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, బండిపెల్లి మనమ్మ, ఐలేష్, హరీష్, భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ లు మారం శ్రీనివాస్, నునావత్ హరిలాల్ నాయక్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) మహా ధర్నా





- నేషనల్ హైవేను ప్రజలతో దిగ్బంధిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణ సమీపంలోని బాణాపురం నేషనల్ హైవే వద్ద అండర్ ప్రోస్ బ్రిడ్జిని నిర్మించాలని లేకుంటే వేలాది మంది ప్రజలతో హైవేను దిగ్బంధం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం గత 75 రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో సోమవారం జిల్లా కేంద్రంలోని బాణాపురంఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్‌రోడ్ పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ సీపీఐ(ఎం) దీక్షల శిబిరం నుండి ప్రారంభమైన పాదయాత్రను సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు జెండా ఊపి ప్రారంభించగా రైల్వే బ్రిడ్జి కింద నుండి నెహ్రూ పార్క్, అంబేద్కర్ ఆర్టీసీ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు వందలాది మంది సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు ప్రజలు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద కార్యకర్తలు నాయకులు బైటాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు డప్పు చప్పులు కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు. పాదయాత్రను కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా సిపిఎం శ్రేణులు ఎర్రజెండాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని ఎరుపెక్కించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత ఎన్‌హెచ్ అధికారులతో ధర్నా వద్ద మాట్లాడించారు. ఎన్‌హెచ్ అధికారులు మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉండడం తో సీపీఐ(ఎం) శ్రేణులు తీవ్రంగా మండిపడ్డారు. దీంతో జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఇతర ఉన్నతాధికారులు సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంతో ఈ విషయంపై చర్చించారు. దీంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించుకొని మూడు రోజులలో సీపీఐ(ఎం) చేపట్టిన దీక్షా శిబిరం వద్దకు వచ్చి ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాపర్తి రాజు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం ఫలితంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందన్నారు. విషయాన్ని గమనించి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద 72 రోజుల నుండి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో సంబంధిత ప్రభుత్వ ఉన్నత అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. ఎన్‌హెచ్ డిఈ బాధ్యతారాహిత్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా మాట్లాడడం మానుకోవాలన్నారు.అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగేంతవరకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అంతవరకు సిపిఎం పార్టీ ప్రజా ఆందోళనలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈనెల 11 వరకు దీక్షా శిబిరం వద్దకు వచ్చి జిల్లా ఉన్నత అధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోతే జాతీయ రహదారిని వందలాది మందితో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, బోడ నరేందర్, భూక్య చందునాయక్, చిట్యాల సోమన్న, ఎండి.అజారుద్దీన్, బిట్ల గణేష్, ఎండి.దస్తగిరి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నేవెంకటమల్లయ్య, పల్లెర్ల లలిత, మంగ బీరయ్య బొట్ల శ్రావణ్ బూడిది ప్రశాంత్ పాము కుంట్ల చందు, ధరావత్ మహేందర్, భూనాద్రి వెంకటేష్, ఎర్రరజిత, జయ,ఎండి. గౌసియా, నాజియా, చీర రజిత, మల్లేష్ అంజయ్య యాకయ్య, శివ, అంజమ్మ, పద్మ, వసంత, నీలిమ, మమత, సుగుణ, హరీష్, సంపత్, ఎల్లయ్య, సైదులు, విజేందర్, మధు, సిద్ధమ్మ పారిజాత, రేణుక, మానస, స్వప్న లావణ్య మతం సాయిప్రసాద్, మల్లేష్, రాజు, ఉపేందర్, సుధాకర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల నెరవేర్చడం ప్రజా ప్రభుత్వానికే సాధ్యం

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదోడి సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని తీగారం పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక కావడంతో సోమవారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ పేదలు మరువలేని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గతంలో వైయస్సార్ పేదల సంక్షేమం కోసం 108 సేవలకు శ్రీకారం చుట్టాడని, సీఎం రేవంత్ రెడ్డి ఉగాదికానుకగా సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టాడన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇవ్వాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తామని తెలిపారు.



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి యువ వికాసం పథకాన్ని ప్రారంభించాడని తెలిపారు. యువవికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తీగారంనుండి చెన్నూరు క్రాస్ వరకు రోడ్డు మార్గాన్ని పూర్తిచేసి బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. తీగారం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశామని, రైతు రుణమాఫీ అందించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల, తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి బక్క మహేష్, ఆర్ఐ రాకేష్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, మాజీచైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, అడ్డూరి రవీందర్రావు, తాజా మాజీ సర్పంచులు పోగు రాజేశ్వరి శ్రీనివాస్, వీరమనేని యాకాంతరావు, నాయకులు బైకానీ ఐలేష్, సోమయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వల్మిడీలో చిన్నారికి పరామర్శ

మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మారబోయిన మనుశ్రీ శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా ఆదివారం వల్మిడి సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టెంటుకూలి తలకు గాయమైన చిన్నారి మనుశ్రీని సోమవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని లక్ష్మీనారాయణపురంలో రూ.6లక్షలతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గతంలో కల్వర్టు ఇరుకుగా ఉండడంతో భారీ వర్షాలకు కల్వర్టు నుండి వరద నీరు వెళ్లకపోవడంతో ఇళ్లలోకి నీరు చేరిందని తెలిపారు. వర్షాలకు వరదనీరు సులువుగా వెళ్లేందుకు నూతనంగా కల్వర్టును నిర్మించేయాలని గ్రామస్తుల కోరిక మేరకు రూ.6లక్షల నిధులను మంజూరు చేశానని తెలిపారు. కల్వర్టు నిర్మాణాన్ని పరితగతిన పూర్తి చేసి బస్సుల పునరుద్దరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల, నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామిగౌడ్, ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కష్ణమూర్తి, అడ్డూరి రవీందర్‌రావు, పోగుశ్రీనివాస్, మజ్జిగ శ్రీశైలం, పోగు చిరంజీవి, బండిపెల్లి మనమ్మ, గూడ రవీందర్, మజ్జిగ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ యాత్ర జయప్రదం చేయాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర భాగంగా సోమవారం జనగామ మండలం ఎల్లంల, సిద్ధెంకి, పెద్దరంచెర్ల గ్రామాల్లో సన్నాహ సమావేశం, పాదయాత్రలు నిర్వహించిచారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరిచే కార్యక్రమని ఆ పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షత వహించగా మండల కో-ఆర్డినేటర్ గంగం నర్సింహ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, టిపిసిసి మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, డాక్టర్ సేల్ నాయకులు డాక్టర్ రాజమౌళి ముఖ్య అతిథు లుగా పాల్గొని కార్యక్రమాని ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్ నీలం పద్మ , జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిరా, గణిపాక మహేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ మిద్దపాక సిద్దులు, సేవాదళ్ ప్రభాకర్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి , ఏఎంసీ డైరెక్టర్స్ నామాల శ్రీనివాస్, బానోత్ బన్ని నాయక్ ,మాజీ మండల అధ్యక్షుడు చిర్రసత్యనారాయణరెడ్డి, బడికకృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ సూపర్‌వైజర్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న గాడిపెల్లి రమేష్ అనారోగ్యానికిగురై రెండు రోజుల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల అండాలు శ్రీరామ్‌లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ డైరెక్టర్లు గిరగాని క్రాంతి కుమార్ బత్తుల వెంకన్న దేశ గాని నాగరాజు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక పురోగతి సాధించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకొని తద్వారా ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించిందని, ఈ పథకం క్రింద బి.సి ఎంబిసి, ఈబీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ వర్గాల ప్రజలు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి బి.రవీందర్ సోమవారం తెలిపారు. అభ్యర్థులు మీసేవ, నెట్ సెంటర్ లో పోర్టల్ **https://tgobmm-snew.cgg.gov.in** ద్వారా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారం కాపీతో పాటు క్రింద తెలిపిన వాటిని జత చేసి గ్రామీణ యువత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోను, పట్టణ యువత మున్సిపల్ కమీషనర్ కార్యాలయం లోను అందచేయాలన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పించాలి

మార్కెట్లో పూర్తిస్థాయిలో అమలు కానీ డిజిటల్ ఈనామ్

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా చందు నాయక్



నవతెలంగాణ-జనగామ

మార్కెట్లోకి రైతులు తీసుకు వచ్చిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్లో రైతుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి జనగామ వ్యవసాయ మార్కెట్ ఇన్చార్జి సెక్రెటరీ నరేంద్రకి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్లో రైతుల ధాన్యానికి కనీసం మద్దతు ధర ఇనామ్ లో రూ. 1850 కి మద్దతు ధర ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. అదేవిధంగా ఈ నామ్ లో సమయానికి అనుగుణంగా అర్థిదారులు, ఖరీదారులు కచ్చితంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతులను నష్టం చేకూర్చే విధంగా ఇనామ్ లో బిడ్డింగ్ లో ధరలు వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మార్కెట్లో మొక్కజొన్నల కొనుగోళ్ల మార్క్‌ఫెడ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోడ రా ములు, ఉర్సుల కుమార్, తాండ్ర ఆనందం తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రంలోని ఇటీవల ఎముల ముత్తయ్య అనారోగ్యంతో మరణించగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కుంటి రాంచందర్, గౌరవ అధ్యక్షులు ప్యాట పక్కీరయ్య, గట్టగల్ల రాములు, ఉపాధ్యక్షులు గట్టగల్ల రాజయ్య, ప్యాట రాములు, గట్టగల్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి గట్టగల్ల సంజీవ, కార్యదర్శి రాగల్ల ఎల్లేష్, సహాయ కార్యదర్శి ముత్యాల జహంగీర్, కోశాధికారి ప్యాట నరేష్, కార్యవర్గ సభ్యులు గట్టగల్ల యాకన్న పాల్గొన్నారు.

ఎముల ముత్తయ్య కుటుంబాన్ని సోమవారం ప్యాట రవి సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

ఈనెల 19 నుండి సమ్మె

● ఎంపీడీవోకు నోటీస్ అందజేసిన జీపీ కార్మికులు



నవతెలంగాణ-గూడూరు

ఈనెల 19 నుండి సమ్మె చేపట్టబోతున్నట్లు గ్రామ పంచాయతీ కార్మికులు మండల పరిషత్ అధికారి ఇ.వీరస్వామి, మండల పంచాయతీ అధికారి సత్యానారాయణలకు సోమవారం సమ్మె నోటీస్ మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 19 నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండీ.మోయినోద్దీన్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-బయ్యారం:

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వేజేళ్ళ సైదులు రావు భవనంలో జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అనేక సంవత్సరాలుగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయకపోతే కార్మికుల ఆగ్రహానికి గురి కాక తప్పదని పాలకులను హెచ్చరించారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీకాంత్‌కు సంతాపం ప్రకటించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈసమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, వెన్ను మోహన్, పురుషోత్తం, గుర్రం రాంరెడ్డి, పెంటయ్య, అప్పయ్య, రాము, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర





● ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్

నవతెలంగాణ-గూడూరు

రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్ర చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు అనంతరం ఓఫంక్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగాన్ని అపహేళన చేస్తుందని విమర్శించారు. అనంతరం రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక. ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం. అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. ఈపాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈకార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలునాయక్, జిల్లా నాయకులు మాధవ్‌పెద్ది ప్రదీప్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, స్థానిక నాయకులు చంటి స్వామి, మధు, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● సీసీ రోడ్డు,సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మండలం కేంద్రంలోని చంద్రుగూడెంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన సుమారు రూ.35 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ పనుల్లో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యామురళీ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ ప్రారంభించారు. ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. పార్టీలకతీతంగా గ్రామఅభివృద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు, ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, గ్రామాల్లో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, స్థానిక నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రసూల్, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-పెద్దవంగర:

సామాజిక సేవే లయన్స్ క్లబ్ అంతిమ లక్ష్యమని, ప్రతి ఒక్కరూ లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి 200 గజాల స్థలాన్ని దాత కేతిరెడ్డి దీపికా సోమనర్సింహారెడ్డి అందించారు. ఆస్థలంలో భవన నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిలు సోమవారం వేర్వేరుగా హాజరై శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు నిస్వార్థమైనవన్నారు. ప్రస్తుత కాలంలో ప్రజలకు విద్య, వైద్య సేవలు భారంగా మారాయని, . సేవా కార్యక్రమంలో తాము సైతం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం లయన్స్ క్లబ్‌కు సహకరిస్తామన్నారు. ఎంపీ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్‌రెడ్డి, పూర్వపు జిల్లా గవర్నర్‌లు రాజేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ శ్రీదేవి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేణుక, మాజీ కార్పొరేటర్ మాధవీ, వెంకన్న, శ్రీనివాస్, మల్లికార్జున చారి, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

● తాగునీరు సరఫరాకు చర్యలు

● కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వేసవిలో తాగునీటి సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలని, రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రత్యేకాధికారులను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు -37, డీఆర్‌డీఏ-5, వ్యవసాయం-3, బీసీ వెల్ఫేర్-2, పంచాయతీరాజ్-4, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం-75 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనారాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డీసీవో వెంకటేశ్వర్లు, డీవీహెచ్‌వో డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్‌అండ్ ఈఈ భీమ్లా నాయక్, డీహెచ్‌వో జి.మరియన్న డీపీవో హరిప్రసాద్, డీడబ్ల్యూవో దేశీరామ్, మెప్మా పీడీ విజయ, డీఎస్‌వో ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీడబ్ల్యూవో ధనమ్మ ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జీఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణరెడ్డి, ఏడీ రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడీసీ డీఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడీ శ్రీనివాస్, ఎల్‌డీఎం మూర్తి, డీఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, పరిపాలనాధికారి పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి



● సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీరామ గ్రామ ఐక్య సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గరిష్ఠ మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అన్నదాతలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుతో పాటుగా, సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇస్తుందని, రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, వ్యవసాయాధికారి గుగులోతు స్వామి నాయక్, ఏపీఎం రమణాచారి, తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోతు నెహ్రూ నాయక్, హామ్యానాయక్, విజయ్‌పాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బానోతు గోపాల్‌నాయక్, ముత్యాల పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులుగౌడ్, గద్దల ఉప్పలయ్య, దాసరి శ్రీనివాస్, సీతారాం నాయక్, అనపురం శ్రీనివాస్ గౌడ్, రాజు, సోమన్న, రాజేష్ నాయక్, సంపత్, దేవేంద్ర, మంజుల, సీసీ సుధాకర్, వీవోఏలు రఘుపతి, వసంత, మనెమ్మ కమిటీ సభ్యులు రజీయ, స్వాతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి

● ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర:

విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో దాత రావుల వెంకట రంగారెడ్డి రూ.50 వేల ఖర్చుతో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మన ఊరు, మన పాఠశాలను మనమే బాగు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థను పాలకులు నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో వేణుమాధవ్, ఎంఈవో బుధారపు శ్రీనివాస్, చిట్యాల కాంప్లెక్స్ హెచ్‌ఎం అర్రోజు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు నరేష్, వెంకటేశ్వర్లు, రాజేందర్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా చరణ్ గౌడ్ నియామకం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా గాడిపెల్లి చరణ్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌లు నియామక పత్రం అందజేశారు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు అలుపెరుగని కార్యకర్తగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన వారిలో చరణ్ ఒక్కరు. గతేడాది జరిగిన ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల గెలుపులో కృషి చేసి పార్టీ గుర్తింపు పొందారు. ఈమేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు.

సీసీ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని సనాతన శివాలయం వెనుక భాగంలో సీసీ రోడ్డు మరమ్మత్తు పనులను సోమవారం ప్రారంభించారు. శివాలయం వెనుకాల ఉన్న వీధి తంగెళ్లపల్లి శ్రావణ్ ఇంటి నుండి నాంచారి వెంకన్న ఇంటి వరకు సీసీ రోడ్డు మరమత్తులు చేపట్టారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ, మాజీ గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్, మాజీ ఎంపీటీసీ అయిలబోయిన సమ్మక్క, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెసర శివ, సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, నాయకులు మండల మల్లేష్‌లు తదితరులు పాల్గొన్నారు.





తెగిపోయిన చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

● ఆలేరు స్టేజి వద్ద గ్రామస్తులు ఆందోళన

● రోడ్డుపై బైఠాయించిన రైతులు

నవతెలంగాణ-నెల్లికుదురు

ఆలేరు గ్రామ పెద్ద చెరువు తెగి నెలలు గడిచినా గండిని పూడ్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని రైతులు ఆలేరు స్టేజి వద్ద ఆందోళన చేసి సోమవారం రోడ్డుపై బైఠాయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కోరే శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, షరీఫ్‌లు మాట్లాడుతూ గతంలో చెరువు నిండుకుండలా ఉండి రైతుల పంటలు పండించుకొని కుటుంబాలను పోషించుకునేవారని, కాని వర్షాకాలంలో నీరు వచ్చి చేరడం వల్ల చెరువుకు గండిపడి మొత్తం నీరంతా వెళ్లిపోయి వ్యవసాయం చేసుకునేందుకు వీలు లేకుండా పోయిందని తెలిపారు. దీంతో ఆ గ్రామ రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చెందారు. అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించకపోతే రైతాంగం ఇబ్బందులు ఎదుర్కునే సమస్య నెలకొందని ఆందోళనలు చేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

● ఎంపీడీవోకు వినతి



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జీపీ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. జీపీ సిబ్బందితో కలిసి సోమవారం ఎంపీడీవో బాలరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అనేక సమస్యలతో ఇబ్బందులపాలవుతున్నామని, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందిస్తున్నామని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిఎడల ఏప్రిల్ 19 తరువాత సమ్మె సిద్ధమవుతామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, ఎస్‌కే.చందుపాషా జి.రాంకోటి, ఎ.కృష్ణ, జి. రమేష్, ఉప్పలయ్య, సీహెచ్.ఉపేంద్ర, సీహెచ్.యాకమ్మ ఎ.రాధ, జి. ఉప్పలయ్య, ఎ.విజయ, సీహెచ్. రామస్వామి, ఎండీ.సుబాన్, టి.ఎల్లయ్యలు పాల్గొన్నారు.



యర్రా శ్రీకాంత్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

● సీపీఐ(ఎం) అధ్వర్యంలో సంతాప సభ

నవతెలంగాణ-గార్ల:

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీ కాంత్ మరణం వామపక్ష ఉద్యమానికి, కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు అన్నారు. తమిళనాడులోని మదురైలో సీపీఐ(ఎం) జాతీయ మహాసభలకు ప్రతినిధిగా వెళ్ళి గుండెపోటుతో మరణించిన యర్రా శ్రీకాంత్ మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్ధానిక మంగపతిరావు భవనంలో వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభను నిర్వహించి శ్రీకాంత్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాంత్ కార్మిక వర్గ పక్షపాతిగా పట్టణంలో అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలంతో ప్రముఖులు, వ్యాపారస్తులు, ఉద్యోగులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, ఎం.నాగమణి, బి.ఉపేందర్‌రెడ్డి, సీహెచ్.ఎల్లయ్య, సీహెచ్.మౌనిక, ఎ.రామకృష్ణ, జి.వీరభద్రం,కె.మహేశ్వరావు, ఎ.పవన్ కుమార్, కోటయ్య, రమేష్, కె.సుజాత, నాగమణి తదితరులు ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

● ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు

● పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మరిపెడ

ఖమ్మం జిల్లాలో ఈనెల 25, 26, 27 తేదీలలో జరగబోయే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఆయన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతిబాస్ మాట్లాడుతూ సమస్యల గురించి పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తున్నామని, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున విద్యార్థులందరూ పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కన్వీనింగ్ సభ్యులు సందీప్, ఉమేష్, అర్జున్, నరేష్ నాయకులు ప్రసాద్, వరుణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు..

ప్రజారోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేయాలి

● డీఎంహెచ్‌వో డాక్టర్ రవి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా ఆరోగ్య పరిరక్షణ పట్ల డాక్టర్లు నిబద్ధత పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐడీవోసీలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, మానవ ఆరోగ్య హక్కును కాపాడేందుకు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందని అందుకే ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినంగా జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు ఆందోళనకర స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో, మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమని కావున ఈసంవత్సరం "ఆరోగ్యకర ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ముందుకు వచ్చిందని తెలుపుతూ ప్రజారోగ్యానికి ములస్తంభం తల్లి బిడ్డల ఆరోగ్యం, తల్లి బిడ్డల ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం కుటుంబాల, ప్రభుత్వాల, నైతిక బాధ్యత మాత్రమే కాదు, సమాన, సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు అత్యవసరమన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారులతో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ జిల్లాను అగ్రభాగంలో ఉంచేందుకు క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ ప్రమీలరావు, డాక్టర్ విజయ్‌కుమార్ డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, ఇన్‌ఛార్జ్ డీపీహెచ్‌ఎన్‌వో మంగమ్మ, శ్రీనివాస్, ఎన్‌హెచ్ ఎంపీడీవో నీలోహన, సౌమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ -మరిపెడ

ప్రమాదవశాత్తు ట్రాలీ రోడ్డు పక్కనే ఉన్న గ్రామ సూచి బోర్డును ఢీ కొని ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామం శివారు జాతీయ రహదారి 365పై సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం జిల్లాకు చెందిన ఓ కుటుంబం హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. అయితే సోమవారం వారు హైదరాబాద్ లోని ఇల్లు ఖాళీ చేసి తిరిగి వారి సొంత ప్రాంతానికి ఓ ట్రాలీలో సామాన్లు తీసుకుని బయలుదేరారు. ఈ క్రమంలో ట్రాలీ డ్రైవర్ నిద్ర మత్తులోకి వెళ్లగా వాహనం అదుపుతప్పి బురహాన్‌పురం వద్ద గ్రామ సూచీ బోర్డును బలంగా ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈప్రమాదంలో ముందు కూర్చున్న వ్యక్తికి కాలు విరగగా, కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. వెనక కూర్చున్న ఇద్దరికి, డ్రైవర్ కు స్వల్పగాయాలవగా క్షతగాత్రులను 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నవతెలంగాణ 6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం ఏప్రిల్ 08, 2025

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



నవతెలంగాణ-మల్హర్‌రావు
మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజ్జగిరి లింగమ్మ, చిన్న తూండ్ల గ్రామానికి చెందిన కోట ఎర్ర సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన అక్కినవేని మాంతయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షులు జాగిరి హరీష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, మాజీ సర్పంచ్‌లు పులిగంటి మమత నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ తోట రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పద్దు రావు, అయిలి కిష్టయ్య, అక్కినవేని సుమన్, వంతకాని వెంకట్ రాజు, పులి గంటి రాములు, అవిర్నేని పురుషోత్తంరావు, సతీష్, ఇండ్ల మహేందర్, అక్కి నవేని సమ్మయ్య, ఇండ్ల శివ సారయ్య, గుంటోజి మల్లయ్య, కొలేటి సత్యనారాయణ, అక్కినవేని లక్ష్మయ్య, రవి పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చిన్నారులకు కంటి పరీక్షలు



నవతెలంగాణ-మహదేవపూర్
మహాదేవపూర్ మండలంలోని అన్నారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం నేషనల్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. అంగవైకల్యం ఉన్న వారు ఆరేండ్ల లోపు పిల్లలను గుర్తించి పరీక్షలు చేస్తామని డాక్టర్లు ఎస్ రవి, దీప్తి, రామ్మూర్తి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో 86 మందికి పరీక్షలు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సుమన్, ఏఎన్ఎం సునిత, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్



నవతెలంగాణ-మహదేవపూర్
మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో సోమవారం సాయంత్రం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. కోట గంగారం, బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో పాద యాత్ర ని ర్వహించారు. మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించు కుందా మనే మూడు సూత్రాల మీద దేశం మొత్తం ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మెసినేని కృ ష్ణారావు, మాజీ ఎంపీటీసీ కాలువ గంగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండెల సత్తమ్మ కుంభం పద్మ, కాల్వ మధుకర్, కనుకుంట్ల వెంకటస్వామి, అంబాల సమ్మయ్య కాల్వ మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

స్టీల్ ప్లేట్లు, పెన్నులు అందజేత



నవతెలంగాణ-కాళేశ్వరం
శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంకు అన్నదాన సత్రంలో భక్తులు భోజనం చేయుటకు హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 స్టీల్ ప్లేట్లను అన్న సత్రం ఇన్చార్జి సాయి తేజకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ అందజేశారు. అలాగే కాళే శ్వరం లోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 6 నుండి 9 వ తరగతి చదువు తున్న 120మంది విద్యార్థులకు ప్రతి విద్యార్థికి రెండు పెన్నుల చొప్పున 240 పెన్నులు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణదేవి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మోసపూరితం : డీఎస్‌పీ



నవతెలంగాణ-గణపురం
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారత రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్ర మోసపూరితమని ధర్మసమాజ్ పార్టీ(డీఎస్‌పీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అందులో పని చేసే అగ్రకుల నాయకులు భారత రాజ్యాంగాన్ని మార్చాలని యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ పాదయాత్రను బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడేది ధర్మ సమాజ్ పార్టీ మాత్రమే అని ప్రజలు గమనించాలని కోరారు.

కలుషం, కొబ్బరికాయ వేలం

నవతెలంగాణ-మహదేవపూర్
కాళేశ్వరం, మహాదేవపూర్ శ్రీరామ నవమి వేడుకలో సీంవరాముల కళ్యాణంలో స్వామి వారి ఉత్సవా విగ్రహల ముందు పెట్టిన కలుషం, కొబ్బరి కాయను వేలం పెట్టారు. రూ.8116 కు మహాదేవపూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాళేశ్వరం లో మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు రూ.7116 కు దక్కించుకున్నారు. అనంతరం అక్కడే ఆలయం ఈవో భద్రాచలం వేదపండితులు కాళేశ్వరం లో లేతకారి రాజబాబు, మహదేవపూర్‌లో వెన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు , ఆలయ ఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

హనుమకొండ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పోరిక రవీందర్
డాక్టర్ ఎం శ్రావణ్‌కుమార్



నవతెలంగాణ- ములుగు
విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని హనుమకొండ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పోరిక రవీందర్ డాక్టర్ ఎం శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈవిషయంలో కృ షి చేస్తున్న సన్ రైజర్స్ హైస్కూల్ యాజమాన్యాన్ని అ భినందిస్తూ సోమవారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఆయన ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని అంశాలపై అవగా హన పెంచుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహార పదా ర్థాల ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఫుడ్ ఫెస్టి వల్స్ దోహదపడతాయన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల వంటకాలు రుచికరంగా ఉన్నాయని కి తాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పె ట్టెం రాజు, వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్దన్, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్



నవతెలంగాణ- ములుగు(వెంకటాపూర్)
యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అ న్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆ ధ్వర్యంలో సోమవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వెం కటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం(పిహెచ్‌సీ)లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ పొగాకు, గుట్కాలు,సిగరెట్లు తీసుకోవడం వలన అనా రోగ్యం పాలవుతారని అన్నారు. ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ఫార్మాసిస్ట్ టీ రాజమణి, స్టాఫ్ నర్స్ ఏ మునెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ వర్గీకరణకు కమిషన్ నియమించాలి

ఈ నెల 17న చలో ఇల్లందు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ
ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలని డిమాండ్‌తో ఈ నెల 17న తలపెట్టిన చలో ఇల్లందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింతా కృష్ణ, ఎమ్మార్పీఎస్ జాతీయ నా యకుడు నెమలి నరసయ్య మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయావరణలో సోమవారం కొమురం భీం విగ్రహం వద్ద ములుగు జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్ ఆధ్వర్యంలో కరపత్ర ఆ విష్కరణ జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. మందకృష్ణ మాదిగ పోరాటంతో వర్గీకరణ కు మార్గం సుగమం అయిందన్నారు. షెడ్యూల్ తెగ లలో విద్య ఉద్యోగ సంక్షేమ ఉపాధి కల్పించాలని రాజ కీయాల్లో ప్రాతినిధ్యాన్ని వహించాలని డిమాండ్ చేశారు. 33 తెగల్లో ఉన్న అత్యంత వెనుక బడిన ఉన్న ఆదివాసి కోయ ఉప కులాలు, ఆదివాసి నాయకపోడ్ లు నష్టపోతున్నారని తెలిపారు. నేటికీ ఆదివాసిలలో పదవ తరగతి కూడా చదవని తెగలు ఉన్నాయని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూలు తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి షెడ్యూలు తె గలను ఏ బీసీలుగా వర్గీకరించాలన్నారు. వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ఆదివాసి తెగలకు పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలోఆదివాసీ నాయక పోడ్ హ క్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ, తుడుం దెబ్బ మహిళా విభాగం ములుగు జిల్లా అధ్యక్షురాలు పోశెట్టి అనసూర్య, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న, నాయకులు పాల్గొన్నారు.

అడవిలో కార్చిచ్చు

ఫారెస్ట్ ఆఫీసు చుట్టుముట్టిన మంటలు
నిద్రమత్తులో ఫారెస్ట్ ఆఫీసర్లు



నవతెలంగాణ-పలిమెల
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రం చుట్టూ అడవిలో కార్చిచ్చు అంటుకున్నది. ఆ మంటలు పెరిగి ఫారెస్ట్ ఆఫీస్ ను చుట్టూ ముట్టాయి. ఆఫీసు తెల్లారే వరకు అలాగే ఉంటుందా అగ్నికి ఆహు తి అవుతుందా తెలియన్నట్టు ఉంది. వాటిని ఆపడానికి ఫైర్ ఇంజన్ కాదు కదా ఫారెస్ట్ ఆఫీసర్లు సైతం ఎవ రూ లేరు. పేరుకే ఆఫీసు ఉన్నది కానీ అందులో ఆఫీ సర్లు ఎప్పుడూ ఉన్నది లేదు. గత కొంతకాలంగా అడవి లో కార్ చిచ్చు రేగుతుంది. అడవిలోని మొక్కలు జంతువులు అగ్నికి ఆహుతి అవుతూ ఉన్నాయి. కానీ ఫారెస్ట్ ఆఫీసర్లు వాటిని ఆపడానికి ప్రయత్నం చేసిన దాఖలాలు లేవు. తాజాగా సోమవారం రాత్రి ఆ కార్చిచ్చు ఫారెస్ట్ ఆఫీస్‌నే చుట్టుముట్టడంతో వాటిని ఆర్పే ప్రయత్నం ఎవరు చేయకపోవడంతో తెల్లారే వర కు ఆఫీసు ఉంటుందా అగ్నికు ఆహుతి అవుతుందా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

మిగిలిపోయిన పండితులకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలి

ఆర్‌యుపిపి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా

నవతెలంగాణ-మహదేవపూర్
మహాదేవపూర్ మండల కేంద్రంలో దారం రాజబాబు స్వగృహంలో సోమవారం మండలస్థాయి సర్వసభ్య సమావేశం జరి గింది. రాష్ట్రీయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్య క్షులు అబ్దుల్లా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పదోన్నతులు పొందిన పండిత సోద రులం దరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంకితభా వంతో పనిచేయాలని సూచించారు. అదే విధంగా మిగిలిపోయిన పండితులకు కూడా పదన్నోతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తదనంతర తెలుగు బోధకులు దారం రాజబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులను ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో పిఆర్ టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత పాల్గొని మాట్లాడారు. పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా సార్ లాంటి నాయకులు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారని పం డితుల పదోన్నతులకై ఆయన చేసిన పోరాటం చరిత్రలో మిగిలిపోతుందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు ఎల్కటి శరత్, రజిత, ప్రసూన, తదితరులు పాల్గొన్నారు

ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్
సింగరేణి పాఠశాలలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్, భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో ఈనెల 10వ తారీఖు నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని, పాఠశాల విద్యార్థులతో పాటు, వివిధ పాఠశాలల్లో చదువుకున్న సింగరేణి కుటుంబీకుల విద్యార్థులు, సింగరేణేతర విద్యార్థులు కూడా శిక్షణా శిబిరంలో చేరవచ్చని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణిని సంప్రదించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | www.navatelangana.com

పికిల్ బాల్ టోర్నమెంట్ కు అనూహ్య స్పందన


నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



100 ఫీట్ల రోడ్డు వడ్డేపల్లి లో మొట్టమొదటి పికల్ బాల్ టోర్నమెంట్ ను ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఇందుల 16 జట్లు పాల్గొన్నాయి.ఇందులో హైదరాబాద్ నుండి 4 జట్లు పాల్గొన్నాయి. రిగా సాగిన ఫైనల్ పోరులో మొదటి స్థానం లో భూపాలపల్లి సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు , కాజీపేట్ ఆర్ పి ఎఫ్ సి ఐ ఎం.సంజయ్, రెండవ స్థానం లో ప్రణీత్ , శ్రవణ్ లు మూడవ స్థానం లో రెహన్ , నిఖిల్ గెలుపొందారు. విజేతలకు ట్రోఫీ తో పాటు నగదు బహుమతి రూ.7000/3500/1500 ని స్టే ఫిట్ నిర్వాహకులు ప్రధానం చేశారు. అనంతరం టి ఆర్ వి కె ఎస్ స్టేట్ ప్రెసిడెంట్, టీజీఎన్ పీడీసీఎల్ జేఏవో కె.వి జాన్సన్ మాట్లాడుతూ పాశ్చాత్యా దేశాలలో ప్రచుర్యం పొందిన ఆటను మొట్టమొదట మన వరంగల్ క్రీడాకారులకు పరిచయం చేసి వారి క్రీడా నైపుణ్యం పెంపు తో పాటు క్రమశిక్షణ, ఫిటినెస్ ,మానసికొల్లాసం కోసం ఈ క్రీడలు ఎంతగానో తొడ్పతాయని అన్నారు. . ఈ కార్యక్రమంలో స్టే ఫిట్ యాజమాన్యం ప్రణీత్, సజన్, ప్రదీప్, పవన్ తోపాటు డాక్టర్ డేవిడ్, విజయ్, రమేష్, సతీష్, రిషి పాల్గొన్నారు.

హామీలకే పరిమితమైన ఇనుప రాతిగుట్టల అభివృద్ధి, ఏకో టూరిజం







నవతెలంగాణ-ధర్మసాగర్

స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్టలను ఏకో టూరిజం,పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాని నెలలు గడుస్తున్నా ఎలాంటి పనులు జరగక పోవడమే కాకుండా ఆ ప్రాంతం రైతులు మా భూములను వేరే వారికి ఎలా పట్టా చేశారని ఇది ఎలా సాధ్యమవుతుందని ఆందోళన చెందుతున్నారు. హామీలకే పరిమితమైన ఇనుప రాతి గుట్టల అభివృద్ధి ఆలోచనలతో మండలంలో వేడెక్కుతున్న భూముల ధరలకు రెక్కలేస్తున్నాయని స్థానిక భూముల యజమానులు ఉవ్విర్లు ఊరుతున్నారని రాజకీయ విశ్లేషకులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్థానిక రైతులు పేర్కొంటున్నారు. హనుమకొండ జిల్లాలో ఉన్న ఏకైక అటవీ ప్రాంతం ఇనుప రాతి గుట్టలు,పేరొందిన ఈ ప్రాంతంలో చుట్టుపక్కల గ్రామస్తులు కొలిచే దేవుళ్ల గుడులు, ఏడాదంతా నిరంతరంగా పారే జలపాతాలు, పశుపక్ష్యాదుల ఆవాసాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. కానీ అవన్నీ ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానిక రైతులు ప్రజలు అధికారులు అయోమయానికి గురవుతున్నా సందర్భాలున్నాయని చెప్పవచ్చు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రపోజల్ ఉన్నప్పటికీ అటవీ శాఖ ఆఫీసర్లు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో కొందరు అక్రమంగా మైనింగ్‌కు పాల్పడుతున్నా సందర్భాలు ఉన్నాయని, ఇంకొందరు అటవీ భూములకు ఎసరు పెట్టి ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విష యాలు వినిపిస్తున్నారు. కానీ ఎప్పటినుండో ఈ ప్రాంతంపై మైనింగ్ మాఫియా డేగకన్నుగా కదలాడుతున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. అయినప్పటికీ ఆఫీసర్లు మైనింగ్‌కే మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో సమీప గ్రామస్తులు అయోమ యానికి గురవుతూనే వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమానికి రెడీ అవుతున్నారని తెలుస్తుంది. హన్మకొండ జిల్లాలోని ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల పరిధిలో ఇనుప రాతిగుట్టలు విస్తరించి ఉన్నాయి. ఈ నాలుగు మండలాల్లో 4,886.17 ఎకరాల మేర ఈ గుట్టలు వ్యాపించి ఉండగా, నిజాం కాలంలోనే దీన్ని అటవీ భూమిగా గుర్తించారు. వివిధ రకాల జంతుజాతులు, ఔషధ మొక్కలకు ఈ గుట్టలు పెట్టింది పేరు. జిల్లాలో ఉన్న ఏకైక అటవీ ప్రాంతం ఇదే కాగా ఇక్కడున్న అటవీ ప్రాంతం ఆఫీసర్ల లెక్కల ప్రకారం జిల్లాలో ఒక శాతం మాత్రమే. క్షేత్రస్థాయిలో ఉన్నదిమాత్రం అంతకంటే తక్కువే. దీంతో ఈఏరియాను రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించి, అటవీసంరక్షణకు చర్యలు చేపట్టాలనే ప్రపోజల్ ఎప్పటి నుంచో ఉన్నాయి. అయినా ఆ దిశగా చర్యలు తీసుకునేవారు కరవవడంతో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి.

ఇటీవల 30 ఎకరాల భూమిని ఆక్రమిం చు కునే ప్రయత్నాలు జరగగా చివరినిమిషంలో ఆఫీసర్లు అడ్డుకుని అక్కడ ప్లాంటేషన్ చేపట్టారు. ఇనుపరాతి గుట్టల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని గుట్టలకు సమీపంలోని దేవునూరు, దామెర, కొత్తపల్లి, ఎర్రబెల్లి, నరహరితండా, ముత్తారం తదితర గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవునూరు (ఇనుపరాతి) గుట్టలలో రోప్ వే, ట్రేకింగ్ మరియు క్యాంపింగ్, అలాగే హన్మకొండ హంటర్‌రోడ్డులోని జూ పార్క్‌ను, ధర్మసాగర్ బండ్ సుందరికరణ చేయాలని, రిజర్వాయర్‌లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుచేసి అభివృద్ధి చేస్తే బాగుంటుందని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. గుట్టపై విలువైన నిక్షేపాలు ఉండటంతో కొందరు నేతల కన్ను దీనిపై పడిందని, ఇలా ఇదివరకు స్థానిక ప్రజాప్రతినిధుల అండతో కొందరు వ్యక్తులు అక్రమంగా ఆఫీసర్ల అండతో పట్టా చేయించుకున్నారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకొందరు అక్రమంగా మట్టి, విలువైన రాయిని తీసుకెళ్లిన సందర్భాలు కోకోల్లోలుగా ఉన్నాయి. గతంలో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామస్తులందరికీ సమాచారం ఇవ్వాల్సి ఉండగా కొంతమందికే తెలియజేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నామ్ కే వాస్తే అన్నట్టుగా అభిప్రాయాలు సేకరించి ఆ ల్యాండ్‌ను మైనింగ్ కోసం అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని రైతులు మేధావులు విశ్లేషకులు పేర్కొంటున్నారు.విశేషాలన్నీ ఇక మాయమే

ఇప్పటికే ఇనుప రాతి గుట్టపై దామెర గ్రామం సమీపంలో మైనింగ్?కు ఆఫీసర్లు పర్మిషన్? ఇచ్చేశారు. అది మాత్రమే కాకుండా ఎక్కడికక్కడ మైనింగ్? కార్యకలాపాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో గుట్టమీద ఉండే ఎన్నో విశేషాలకు ముప్పు ఏర్పడుతోంది. ఈ గుట్టల్లో బలపాలొద్ది, తీగలొద్ది, జాలులాల అనే మూడు వాటర్? ఫాల్స్? ఉన్నాయి. ఇవి ఏడాదంతా నిరంతరంగా పారుతూనే ఉంటాయి. ఈ నీటితో చుట్టుపక్కల ఉన్న దాదాపు 400 ఎకరాలు సాగవుతుంటాయి. అంతేగాకుండా దేవునూరు గ్రామ సమీపంలోని జాలు పక్కనే దాదాపు ఆరేడు ఎకరాల్లో బటర్‌ఫ్లై జోన్ కూడా ఉండి,అక్కడ రోజూ వివిధ రకాల సీతాకోకచిలుకలు సందడి చేస్తుంటాయని చెప్తూ ఉంటారు.గుట్ట మీద మునుల విగ్రహాల వద్ద ఏటా కార్తీక పౌర్ణమి రోజుల చుట్టుపక్కల ప్రజలు జాలు మల్లన్న జాతర కూడా నిర్వహిస్తుంటారు.

వెనకటి కాలంలో ఇక్కడి ఒక ప్రాంతంలో ఏనుగులు ఆవాసం ఏర్పాటు చేసుకున్న ఏనుగుల మడుగు, నక్సల్స్ ప్రభావిత సమయంలో నిర్మించిన అమరవీరుల స్తూపం ఇలా ఎన్నో విశేషాలు ఈ గుట్టపై ఉన్నాయని,దీంతో ఇక్కడికి చుట్టుపక్కల ప్రజలు ఆహ్లాదం కోసం వచ్చి వెళ్తుంటారు స్థానికులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇన్నిప్రత్యేకతలున్న ఈ గుట్టలను టూరిస్ట్ స్పాట్‌గా డెవలప్ చేస్తామని కలెక్టర్‌గా ఆమ్రపాలి ఉన్న సమయంలోనే చెప్పారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్థానిక ఎంపీ కడియం కావ్యతో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు మేధావులు రాజకీయవిశ్లేషకులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కోరుతున్నారు.

రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాజ్యాంగాన్ని కాపాడాల్సిన భాద్యత దేశ పౌరులుగా మనదేనని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు.సోమవారం హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి, సిద్ధాపూర్, హరిచంద్ర నాయక్ తండాలలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర జోరుగా సాగింది. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చిన నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,దేశ ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్,కాంగ్రెస్ నాయకులు బంక సరళ, లక్ష్మారెడ్డి, జోరుక పూల, బిగుళ్ల సురేష్, పల్లె దయాకర్,మంద రాజు,మదన్ గౌడ్,స్వాతి, పాల్గొన్నారు.

పేదలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న ప్రభుత్వం

పేదింటి బిడ్డలకు పెద్ద దిక్కుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హసన్ పర్తి మండలంలోని సిద్దాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఒక లబ్ధిదారుని ఇంట్లో సన్న బియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

ఆడపిల్లలను రక్షిదాం... చదివిద్దాం

నవతెలంగాణ-సుబేదారి

ఆడపిల్లలను రక్షిదాం చదివిద్దాం అని డిఎమ్ సి కల్యాణి అన్నారు. బేటీ టీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళలు పిల్లలు మరియు వయో వద్దుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం శాయంపేట అంగ న్వాడీ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డిఎంసీ కళ్యాణి మాట్లాడుతూ అందరు పౌష్టిక ఆహారం తీసుకోవాలి. అలాగే ఆడ పిల్లలను రక్షిదాం చదివిద్దాం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఎంసీ కళ్యాణి, జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత, మానస, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త,అంగన్వాడీ టీచర్స్, బాలింతలు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడిన యువకుడి అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

జల్సాల కోసం దొంగత నాలకు పాల్పడిన యువకు డిని అరెస్ట్ చేసి రిమాండ్ క పంపా మని పాలకుర్తి సీఐ గట్ల మహేం దర్ రెడ్డి తెలిపారు. సోమవారం దొంగతనానికి పాల్పడిన యువ కుడి అరెస్ట్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై దూలం పవన్ కుమార్ తో కలిసి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం తులసియా తండాకు చెందిన బానోతు నవీన్ పాలకుర్తి మండలం లోని వావిలాల లో మార్చి నెలలో బెల్లీ మల్లేష్ యాదవ్ ఇంటిలో దొంగతనానికి పాల్పడి రెండున్నర తులాల నగలు, రెండు జతల కాళ్ళ వెండి పట్టీలు దొంగిలించాడని తెలిపారు. జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎసిపి అంబటి నర్సయ్య పర్యవేక్షణలో దూలం పవన్ కుమార్ తో పాటు కానిస్టేబుల్ రమేష్, రాజ్ కుమార్ లు నిందితున్ని పట్టుకునేందుకు దర్యాప్తు చేపట్టారని తెలిపారు. నిందితుడి పై గూడూరు, నెల్లికుదురు పోలీస్ స్టేషన్లో దొంగతనాల కేసులు ఉన్నాయని, జైలుకు వెళ్లాడని తెలిపారు. నిందితున్ని పట్టుకునేందుకు కృషిచేసిన ఎస్సై దూలం పవన్ కుమార్, అసిస్టెంట్ అనాలిటికల్ ఆఫీసర్ సల్మాన్ పాష, కానిస్టేబుల్ రమేష్, రాజకుమార్, సురేష్, సూర్య ప్రకాష్, రమేష్, రవి, ఏయాకయ్య, ప్రశాంత్, రోహిత్ లను సిపితోపాటు డీసీపీ అభినందించారు.

మృతుడి కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దామెర

బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి బాసటగా నిలిచిన సంఘటన లేదళ్ల గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే దామెర మండల పరిధిలోని లాదెళ్ల గ్రామానికి చెందిన సుధమల్ల శ్రీపాల్ (45) ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా 1994- 95 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కి చెందిన బాల్యమిత్రులు మృతుడి కుటుంబానికి రూ.66వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబా నికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, మోహన్, శివకుమార్, ప్రమోద్ రెడ్డి,డి కుమార్,పి ఉమారాణి,పి రమాదేవి,రాధిక, రాజేశ్వరి, రజిత,వి రవి, సంతోష బాబు,రమణాచారి, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండలంలోని జమాల్ పురం టీటీ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, కాలేజీలో మిషన్ భగీరథ వాటర్ లీకేజీని సోమవారం మిషన్ భగీరథ ఏఈ హరీష్ పరిశీలించారు. హాస్టల్లో నుండి పైప్ లైన్ ద్వారా ప్రవహిస్తున్న మంచి నీటిలో, మురుగు నీరు కలువకుండా ఇంకుడు గుంత ద్వారా అరికట్టుకోవాలని ప్రిన్సిపాల్ కు సమస్యను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజారాణి కాంగ్రెస్ పార్టీ జమాల్‌పురం గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్, మిషన్ భగీరథ లైన్ మెన్ రజనీకాంత్, బన్నీ, సూపర్ వైజర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పీఎంశ్రీ వరం

● క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఆజాద్

నవతెలంగాణ-పెద్దవంగర:



ప్రభుత్వ పాఠశాలలకు పీఎం శ్రీ వరమని జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఆజాద్, ఎంఈవో బుధారపు శ్రీనివాస్‌లు అన్నారు. పీఎం శ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాల అవుతాపురం లో పాఠశాల వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళాధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అవుతాపురం పాఠశాల పీఎం శ్రీకి ఎంపిక కావడం గొప్ప విషయం అన్నారు. ఈ పథకం ద్వారా పాఠశాలకు సకల సౌకర్యాలు లభిస్తాయనిన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎంలు విజయ కుమార్, లీలా శోభారాణి, శేషావల్లి, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, శ్రీనివాస్, మహబూబ్ అలీ, నరసయ్య, సమ్మయ్య, సోమయ్య రామతార తదితరులు పాల్గొన్నారు.

వరంగల్

విద్యార్థులు సజనాత్మకతను పెంపొందించుకోవాలి

ఎంఈవో గాయపు లింగారెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు సజనాత్మకతను పెంపొందించుకోవాలని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి అన్నారు. ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా మండలం లోని రోళ్లకల్, సోమారం ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు సోమవారం కొంకపాక ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భనలో భాగంగా విద్యార్థులు కొంకపాక ఉన్నత పాఠశాలలోని సైన్స్ ల్యాబ్, కంప్యూటర్, స్పోర్ట్స్ ల్యాబ్ పాఠశాలలోని అన్ని వసతులను పరిశీలించారు. వాటి విశిష్టతలను ఇతర వివరాలను కొంకపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం కొంకపాక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ భిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కొంకపాక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ భిక్షపతి మాట్లాడుతూ ప్రాథమికోన్నత విద్యాభ్యాసం అనంతరం ఉన్నత విద్యాభ్యాసం కొరకు ఉన్నత పాఠశాలలో చేరే విద్యార్థులకు పాఠశాల వాతావరణాన్ని ముందస్తుగా పరిచయం చేసే కార్యక్రమమే ట్విన్నింగ్ ప్రోగ్రామ్ అని తెలిపారు. దీనిలో భాగంగానే 3 ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు తమ పాఠశాలను సందర్శించినట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో రోల్లకల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, సోమారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, అనంతారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకర్, కొంకపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు

● మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణి చేస్తుంటే ప్రజలలో అధరణచూసి ఓర్వలేకనే బిజెపి నాయకులు అర్ధరాహిత్యమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ విమర్శించారు.మండల కేంద్రంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత పది సంవత్సరాలలో ఒక్క రోజైనా కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందా అని ప్రశ్నించారు. పేదల పక్షాన పేదల కడుపు నింపడం కోసం సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా ప్రజలలో వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇదే నిజమైతే దేశం మొత్తంలో ఈసన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఇంప్లిమెంట్ ఎందుకు చేయలేకపోతున్నారని ఆయన ఎత్తి చూపారు.ఆయనతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ విధానాలపై విశ్వాసం సన్నగిల్లుతోంది

- రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు మోర్తలా, సింగతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు మోర్తాల చందర్ రావు, సింగతి సాంబయ్యలు అన్నారు. సోమవారం వెంకట్రామ జంక్షన్ సమీపంలోని ఎంసీపీఐ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రథమ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు చందర్ రావు, సాంబయ్యలు మాట్లాడుతూ వరంగల్ నగరంలో మే26, 27, 28 తేదీలలో జరగనున్న ఎంసీపీఐరాష్ట్ర ప్రథమ మహసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకుడు మాదం తిరుపతి, జిల్లా నాయకులు బల్సుకూరి నర్సయ్య, మాలోతు రాజేష్ నాయక్, బాలగోని రాకేష్, ఇప్ప ఆదినారాయణ, జన్ను ప్రభాకర్, సింగిరెడ్డి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొండేటికీ క్షమాపణ చెప్పాలి

● దళిత ప్రజాసంఘాల నిరసన

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో జరిగిన వివక్షపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి.

శ్రీరామ నవమి సందర్భంగా వర్ధన్నపేటలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌పై వివక్ష అనే వార్త నవతెలంగాణలో ప్రచురితమైంది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సైతం మాజీ ఎమ్మెల్యేను గౌరవించుకోవాలని, దళిత నాయకుడిని అవమాన పరచడం తగదని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సోమవారం వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వద్ద దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు పలువురు దళిత నాయకున్ని అవమానపరచడం, ఆలయంలో వివక్ష చూపడం తగదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వారు భేషరతుగా క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ సెంటర్ వద్ద డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య , మాదిగ సంక్షేమ ఐక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, అంబేద్కర్ జేఏసీ అధ్యక్షులు తుమ్మల శ్రీధర్ పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గాలి దుమారం...విరిగిన చెట్లు..!

● రాకపోకలకు అంతరాయం..

నవతెలంగాణ-నర్సంపేట



సోమవారం సాయంత్రం బలమైన గాలి దుమారం బీభత్సం సృష్టించింది..పలు చోట్ల చెట్లు విరిగిపోయి రోడ్డుపై పడ్డాయి. మహేశ్వరం, లక్నేపల్లిలో నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడి, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న సీఐ డి.రమణమూర్తి, స్పందించి కొద్దిసేపట్లోనే ఎస్ఐ అరుణ్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో కలిసి జేసీబీ సహాయంతో కూలిపోయిన చెట్లను తొలగించి, రోడ్డుపై రాకపోకలను యధావిధిగా కొనసాగేలా చర్యలు చేపట్టారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: టీఎస్ టీటీఎఫ్

నవతెలంగాణ-బయ్యారం:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరునాయక్ అన్నారు. ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాపుసింగ్ బాలాజీ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం సోమవారం ఎంపీపీఎస్ బయ్యారం పాఠశాల నందు సోమవారం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ బకాయిలు, కరువు భత్యం ఉద్యోగస్తులకు కల్పించాలని కోరారు. డీఎస్సీ 2008 ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు అందించాలని, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. యూపీఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని అములు పరచాలని, రాష్ట్రంలోని మండల విద్యాశాఖాధికారులు, జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోతు శివ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములునాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్, లక్ష్మణరావు, సీనియర్ ఉపాధ్యాయులు శంకర్, రాష్ట్ర కార్యదర్శి రంగన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్యానాయక్, మండల నాయకులు రామారావు, గార్ల మండల అధ్యక్షులు వీరు, నాయకులు రాజు, శివా, గంగావత్ శ్రీను, చిరంజీవి, సక్రు, శంకర్, రాంజీ, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో అన్యాయాలను అరికట్టాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్

రాష్ట్ర కార్యదర్శి ననప విష్ణు

నవతెలంగాణ-బయ్యారం:

ఏజెన్సీలో అన్యాయాలను అరికట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు అన్నారు. సోమవారం ఆ సంఘం అత్యవసర సమావేశం మండలంలోని కొత్తపేట సెంటర్ నందు జిల్లా అధ్యక్షులు తాటి సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ మండలం అయినటువంటి బయ్యారం మండలంలోకి గిరిజనేతరులు వలస చేరి స్థిర నివాసాలు ఏర్పరచుకొని వ్యాపారాలు పెట్టుకొని ఏజెన్సీలోని అమాయక ఆదివాసీలను కూలీలుగా చేర్చుకుంటూ ఆదివాసి చట్టాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. అక్రమంగా ఆదివాసి భూములను రాజకీయ అండదండలతో ప్రభుత్వ భూములను స్వాధీన పరచుకొని అక్రమ మట్టి తవ్వకాలు ఏర్పరుచుకుంటూ ఇటుక బట్టి వ్యాపారాలు చేస్తూ ఏజెన్సీలోని 1/70 చట్టానికి విరుద్ధంగా వ్యాపారాలు చేపడుతూ ఇక్కడ ఉన్నటువంటి ఆదివాసులకు అన్యాయం చేస్తూ ఇక్కడ అధికార యంత్రాంగం, రాజకీయ యంత్రాంగం వాళ్ళ డబ్బు అధికారంతో వాళ్లను చేతిలో పెట్టుకొని ఆదివాసులు చట్టాలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో అన్యాయాలను అరికట్టాలని పలుమార్లు అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించుకున్న పట్టించుకోకుండా వలస గిరిజనేతరులకు కొమ్ముకాస్తూ ఉన్న అధికారులను తక్షణమే తొలగించి ఆదివాసి చట్టాల విలువలు తెలిసిన అధికారులను నియమించి ఇక్కడ జరిగే అన్యాయాలను అరికడుతూ, ఆదివాసీల చట్టాలను కాపాడే విధంగా చూడాలన్నారు. ఈసమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మంకిడి సురేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ వర్స ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి దారం సాంబరాజు, జిల్లా కోశాధికారి పూనెం జనార్ధన్, మండల గౌరవ అధ్యక్షులు ఇర్ప రాజేష్, ఉపాధ్యక్షులు ఇర్ప రామారావు, ఉపాధ్యక్షులు ఈసం కృష్ణ, డివిజన్ నాయకులు తాటి ప్రవీణ్, మండల నాయకులు బచ్చుల వెంకటేష్, కొటేం రవి, వట్టం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికే వెలుగు..



- పార్టీలు ఆయన చెప్పినవి పాటించాలి
- మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

దేశానికి స్వాతంత్రం సిద్ధించాకా దేశంలో ప్రజాస్వామ్య పాలన, అన్నివర్గాలకు సమాన ప్రాధాన్యత, మహిళా లోక జాగృతి, షెడ్యూల్ట్ కులాల ఉన్నతికి, భావి భారతానికి ఉజ్వల భవిష్యత్ ఉండేలా రాజ్యాంగాన్ని లిఖించిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అనుసరించిన విధానమే దేశానికి వెలుగుగా నిలిచిందని, ఆయన సిద్ధాంతాలను అందరు పాటించాలని, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి కొనియాడారు. సోమవారం మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామంలో సర్గీయ రామసహాయం రంగారెడ్డి ఆర్థిక చేయూతతో గ్రామంలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీత వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎనలేదనిదన్నారు. అంతటి మహనీయుడైన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామ పెద్దదిక్కు ఇటీవల అనారోగ్యంతో మరణించిన రంగారెడ్డి కృషి చేయడం అభినందనీయమన్నారు.

రంగారెడ్డి, నూకల నరేష్‌రెడ్డిల మరణం బాధాకరం

ఇటీవల కాలంలో అనుకోకుండా నా అనుచరులు రామసయం రంగారెడ్డి, నూకల నరేష్ రెడ్డిలు వీరిద్దరూ అకాల మరణం చెందడం బాధాకరమని వారిద్దరు లేకుంటే నా కుడి భుజం పోయినట్టు ఉందని ఆయన బాధను వ్యక్తం చేశారు. వారిద్దరూ అందరికీ మంచి చేసేవారని ఎవరికి చెడు చేయలేదని, వారిని మనం ఎప్పుడు మర్చిపోకూడదు అంటూ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరిరెడ్డి, మరిపెడ ఎంఈవో అనితా దేవి, గ్రామ పెద్దలు రామసహాయం సత్యనారాయణరెడ్డి, రామసహాయం ఆనంద్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పాశం నరేష్ రెడ్డి, రామసహాయం అంజి బాబు, రామసహాయం రఘునందన్ రెడ్డి, ఈర్ల రవి, సీత వీరభద్రం, నియోజకవర్గ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, వల్లూరి కృష్ణా రెడ్డి, కుడి మహేందర్ రెడ్డి, పానుగోతు రాంలాల్, మెంచు అశోక్, వీసారపు శ్రీపాల్ రెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, మండల నాయకులు రాచకొండ అంజి, తేజావత్ నెహ్రు, తేజావత్ భరత్, గ్రామ నాయకులు సీత అంజి, కొమ్ము అశోక్, పాలెపాక ఎల్లయ్య, గణేష్, ప్రవీణ్, వెంకన్న, ఎర్ర భిక్షం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి. రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ళ నవీన్, పాల్వాయి ఇద్దయ్య, సీనియర్ నాయకులు బంధు పరశురాములు, బొజ్జ. విజయ్, చింత.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

- ఆస్పత్రి సూపరిండెంట్ సుగుణాకర్ రాజు

నవతెలంగాణ-తొర్రూర్



గర్భిణీ స్త్రీలు పోషక ఆహారం తీసుకున్నప్పుడే శిశువు ఆరోగ్యంగా ఉంటుందని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్ రాజు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొర్రూర్‌లో గర్భిణులు, సాధారణ మహిళలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవజాత శిశువుల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) 2025 సంవత్సరానికి " గాను ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు " అనే అంశాన్ని తీసుకొని అమలు చేస్తుందన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం 1948లో మొదటి ఆరోగ్య సభ ప్రారంభమైనప్పటి నుండి మరియు 1950లో అమల్లోకి వచ్చినప్పటి నుండి, ఈ వేడుక ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించిన ప్రాధాన్యత గల ప్రాంతాన్ని హైలైట్ చేయడానికి ఒక నిర్దిష్ట ఆరోగ్య అంశంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలియచేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మంచి పోషక పదార్థాలు గల ఆహారం పాలు, గుడ్లు, ఆకు కూరలు, మాంసాహారం తీసుకోవాలని, అలా తీసు కుంటే పుట్ట బోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మించు తాడని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్, డాక్టర్ మీరాజు, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నందన, పీహెచ్ఎన్ సుందరి, జయమని, సూపర్ వైజర్, ఎంఎల్‌హెచ్‌పీలు మహేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జ్ కట్టా శ్రీనివాస్

నవతెలంగాణ-పర్వతగిరి



జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జ కట్టా శ్రీనివాస్ కోరారు. ఎమ్మెల్యే మాట్లాడిన వీడియోలు పెట్టి మండల ప్రజలు తరిమి కొట్టారనితప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గత 10 ఏండ్ల మీ దోపిడీ పాలన లో చేసిన విధ్వంసం ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. అందుకే మిమల్ని మీఫామ్ హౌజ్ పాలనను ప్రజలు ఎల్లప్పుడూ మరిచిపోలేరన్నారు. అన్నారు. నిరంతరం రాష్ట్ర ప్రజలకు అందుబాటులో వుండి పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే అది సాధ్యం అవుతుందన్నారు.



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

● కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో సోమవారం డీవైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌ను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని, ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలన్నారు. డీవైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించాలని ఆలోచనతో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ వద్దకు వెళ్లి విషయం తెలిపిన వెంటనే వారు సానుకూలంగా స్పందించి యువత చెడు దారి పడుతున్న ఈ రోజుల్లో మీలో ఇలాంటి ఆలోచనలు రావడం గర్వించదగ్గ విషయమని మీరు ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా చేస్తున్న మీరు కార్యక్రమాలకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని మాకు భరోసా కల్పించి మమ్మల్ని ముందుకు నడిచేలా ప్రోత్సహించి ప్రథమ బహుమతిగా రూ10,016లను అందజేస్తూ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా కల్పించి మా ఆహ్వానం మేరకు విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ద్వితీయ బహుమతిగా డీఈ విజయ్ రూ.5,015 రూపాయలను అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సురేష్ గౌడ్, కొండేటి కళాధర్, గొడిశాల వెంకన్న, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న గౌడ్, కాలేరు వెంకన్న, కందుకూరి దాస్, తీగల సునీత, మేన్పు పద్మ, వల్లాల రాజేందర్, వల్లాల శ్రవణ్, అనిల్, శాల్వా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ- మరిపెడ

హైదరాబాద్‌లో ఉరేసుకుని మరిపెడకు చెందిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మరిపెడ మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం కాలనీకి చెందిన కొమ్ము పరుశ రాములు పెద్ద కూతురు స్పందన(18) హైదరాబాద్‌లో తన తల్లితో ఉంటోంది. ఇటీవల ఇంటర్ పరీక్షలు కూడా రాసింది. కాగా కుటుంబ సమస్యలతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





అక్రమ ఇసుక నిల్వలు నియంత్రించేది ఎవరు..?

● మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్న ఇసుక వ్యాపారం

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని ఉమ్మడి ముల్కనూరు గ్రామ పంచాయతీ ఏరియాలో కుప్పలు, తెప్పలుగా ఇసుక అక్రమ నిల్వలు వెలుస్తున్నాయని ఈ ప్రాంత ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గత 5 రోజుల క్రితం ఇదే పంచాయతీ దుబ్బగూడెంలో సుమారుగా 30 ట్రిప్పుల ఇసుక డంపును రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన విషయం పాఠకులకు విణతీతమే. గత కొన్ని నెలలుగా రాంపురం సమీపంలో సైతం భారీ ఇసుక డంపును పోలీసు, రెవెన్యూ అధికారులు సీజ్ చేసి వేలం పాట నిర్వహించారు. తాజాగా ముల్కనూరు ప్రాంతంలో బయ్యారంలో వెళ్ళే మార్గంలో చింతరేవు సమీపంలో పదుల సంఖ్యలో ఇసుక అక్రమంగా నిల్వ చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక తవ్వకాలు, ఇసుక తరలింపు పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సైతం జిల్లా, మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినప్పటికీ కొంత ఇసుక అక్రమ రవాణా కొంత మేరకు తగ్గినప్పటికీ మరలా పోలీసు ల కళ్లు కప్పి ఇసుక అక్రమ రవాణా దారులు అర్ధ రాత్రులలో జేసీబీలతో స్థానిక పాకాల ఏటి నుండి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి డంపులు చేస్తూ ట్రాక్టరు ఇసుక రూ.3-4 వేలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటుంటారని మండల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానుండటంతో ఇసుక అక్రమ దారులు ముందుగానే ఇసుక తవ్వకాలు చేపట్టి డంపులు చేసుకుంటున్నట్లు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలు జరపకుండా చర్యలు చేపట్టాలని, ఇసుక నిల్వలను గుర్తించి సీజ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈవిషయమై తహసీల్దార్ కృష్ణ వేణిని ఫోన్‌లో వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం:

సర్వే నంబర్ 153లో 6 ఎకరాల భూమిని రక్షించాలని, మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్, ఎహెచ్‌పీఎస్, తుడుందెబ్బ, ఎంఎస్‌పీ సంఘాల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమానాయక్, తుడుందెబ్బ నాయకులు విక్రమ్‌లు మాట్లాడుతూ మండల పరిధిలోని కొత్తపేట శివారు దుబ్బగూడెం సమీపంలోని కాటమయ్య దేవాలయం సమీపంలో సర్వే నెంబర్ 153 లోని సుమారు 6 ఎకరాల భూమిని, అగ్రవర్ణానికి చెందిన బండి సైదులు, బండి నరేష్‌లు గత కొన్ని సంవత్సరాలుగా కౌలు రూపంలో తీసుకొని యజమానిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి ఆయొక్క భూమిని అక్రమించుకున్నారన్నారు. ఆ భూములను ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షురాలు ఎండీ.రజియా, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంటా శ్రీనివాస్, ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు భద్రునాయక్, జిల్లా నాయకులు గుగులోతు మంగీలాల్ నాయక్, సోమోజీ నాయక్, చంద్రశేఖర్, అజాద్, జవహర్‌లాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు హర్షనీయం

- గ్రూప్-1 ర్యాంకు అధికారి పార్థ సారథి

నవతెలంగాణ-మరిపెడ





సాధారణంగా వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తుంటారు కాని ప్రజల దాహార్తి ఎండ నుంచి శారీరక ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎల్లంపేట గ్రామానికి చెందిన డీఎస్పీ కొండం పార్థ సారథి అన్నారు. సోమవారం తన సొంత మండలమైన మరిపెడలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి తండ్రి సోమయ్య జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మచ్చ వెంకటనర్సయ్య, ఆర్యవైశ్య సంఘంతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, మచ్చ వెంకటరామ నరసయ్య, పువ్వాడ హరిప్రసాద్, మధు, తల్లాడ సురేష్, బుద్ధ శ్రీనివాస్, కందిబండ ప్రసాద్, ఉప్పల వెంకన్న, ఉప్పల వెంకటేశ్వర్లు, తల్లాడ లోహిత్, ఆర్య వైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

-వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం...

-సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జన వికాస సంస్థ సెంటర్ కో-ఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. సోమవారం మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో స్టేజి గ్రామానికి చెందిన కోనేటి మణెమ్మ భర్త కోనేటి వెంకన్న జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సహా ఆర్డినేటర్ జజ్జూరి వాణి, డొనికెన ఉపేంద్ర, గుంటి ఎల్ల, శ్రావణ్, కోనేటి లక్ష్మి, భిక్షపతి, అన్నపూర్ణ, నర్సమ్మ, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి సాగులో ముందస్తు మెళకువలు పాటించాలి

● మండల వ్యవసాయ అధికారి రాంనర్సయ్య

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

రైతులు వచ్చే సాగులో పత్తి పంటలో మెలకువలు పాటించి సాగు ప్రణాళికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల వ్యవసాయాధికారి రామ నరసయ్య రైతులకు వివరించారు మండలంలోని కంటాయపాలెం, సోమారం కుంట తండా తదితర గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి విత్తన సాగులో ముందస్తు సాగు ప్రణాళికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణా అధికారులు ఆమని, వినయ్ వర్మ మానస, రైతులు కిషన్ నాయక్, జితేందర్ రెడ్డి, మందపూరి శ్రీధర్, కృష్ణమూర్తి, నరేందర్‌లు పాల్గొన్నారు.

